

- ఎంత గొప్పగా జీవించావో నీ చేతులు చెప్పాలి. ఎంత గొప్పగా మరణించావో ఇతరులు చెప్పాలి

Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 20 | శనివారం 14 జూన్ 2025 | పేజీలు : 10 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## ఆక్రమణలు తొలగించండి

### - సూర్య వాస్తవం కథనానికి స్పందన

- జబ్బల శ్రీనివాసులకు ఆదేశాల జారీ చేసిన తహశీల్దార్...
- 'కలెక్టర్ సారు... స్పందించండి' కథనంపై భూ కబ్జాను పరిశీలించిన తహశీల్దార్..
- మండల సర్వేయర్‌తో చెరువుకు సరిహద్దురాలను గుర్తించిన అధికారులు..
- సూరయ్య చెరువు కబ్జా జరిగినట్లు నిర్ధారణ..




**మదనపల్లె - సూర్య వాస్తవం :**

సూర్య వాస్తవం కథనానికి స్పందన లభించింది. అన్నమయ్య జిల్లా, మదనపల్లె మండలం, పూతబోలు పంచాయతీలోని సూరయ్య చెరువును ఓ క్వారీ నిర్వాహకుడు కబ్జా చేయడంపై గ్రామస్తులు ఇటీవల సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ కు ఇచ్చిన ఫిర్యాదుతో వాస్తవాలను

- మిగతా 2లో..



## ఫ్రీ హోల్డ్ పథకం...

## స్పష్టత ఉన్నట్లా.. లేనట్లా..

- కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు అవుతున్నా ఫ్రీ హోల్డ్‌పై కానరాని స్పందన
- లబోదిబోమంటున్న ఫ్రీ హోల్డ్ రైతులు.. కొనుగోలుదారులు
- ఫ్రీ హోల్డ్‌పై నేడు రేపో స్పష్టత రాకుంటే ఆత్మహత్యలే అంటున్న కొనుగోలుదారులు, రైతులు

**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం :**

కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఫ్రీ ఓల్డ్ భూములపై నిగ పెట్టనే పెట్టింది. పడి ప్రభుత్వం రైతులకు ఫ్రీ హెూల్డ్ భూములకు రైతులు విక్రయించుకొని అదే విధంగా రైతుల నుంచి కొనుగోలు చేసిన కొనుగోలుదారులు రిజిస్టర్ చేసుకుంటూ వెంచర్లు వేసుకుంటూ విక్రయించుకుంటే సమయానికి కూటమి ప్రభుత్వం ఆపడంతో అటు రైతులు ఇటు కొనుగోలుదారులు తీవ్ర ఆవేదనకు గురి అయ్యారు. ప్రభుత్వం తొమ్మిది నెలలుగా శ్రీహరి పై ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడంతో ప్రభుత్వం నుండి ఫ్రీ హెూల్డ్ పై స్పష్టత వస్తుందా రాదా అన్న సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికే రైతుల నుండి కొనుగోలు చేసిన కొనుగోలుదారులు అగ్రిమెంట్లు టైం అయిపోతున్నప్పటికీ రైతులు తమకు అదనంగా సమయం ఇవ్వడం లేదని అంతేకాకుండా

- మిగతా 2లో..

### ప్రజల దృష్టి మరల్చేందుకే

## చంద్రబాబు కృత్రిమ వివాదం సృష్టించారు

- కొమ్మినేనికి సుప్రీంలో ఊరట లభించడంపై జగన్ స్పందన
- అమరావతి మహిళలపై వ్యాఖ్యల కేసులో కొమ్మినేనికి సుప్రీంకోర్టులో ఊరట
- సీనియర్ జర్నలిస్టును వెంటనే విడుదల చేయాలన్న సుప్రీం ఆదేశాలు
- ఇది చంద్రబాబు నిరంకుశత్వానికి చెంపపెట్టు అన్న వైఎస్ జగన్
- కొమ్మినేనికి సంబంధం లేని వ్యాఖ్యలు ఆపాదించారని జగన్ విమర్శ
- సుప్రీం తీర్పుతో చంద్రబాబు కుట్ర బట్టబయలైందని వ్యాఖ్య



**అమరావతి - సూర్య వాస్తవం, జూన్ 13**

అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యల కేసులో సీనియర్ పాత్రికేయుడు, సాక్షి చానల్ న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో ఊరట లభించడంపై వైసీపీ అధినేత జగన్ స్పందించారు. "సత్యమేవ జయతే" అంటూ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు గారిని వెంటనే విడుదల చేయాలంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు చంద్రబాబు గారికి పెద్ద చెంపపెట్టు. నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు న్యాయస్థానం గట్టిగా బుద్ధిచెప్పింది. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు ఈ అరెస్టు తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ముదావహం.

అమరావతి నిర్మాణం పేరిట వేల కోట్ల అవినీతి నుంచి, తన పాలనా వైఫల్యాల నుంచి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి తన ఎల్లో మురాతో కలిసి చంద్రబాబుగారు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు.

- మిగతా 2లో..

### 23 నుంచి ఇంటింటికీ

## 'తొలి అడుగు' విజయయాత్ర

- టీడీపీ శ్రేణులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- త్వరగా పార్టీ సంస్థాగత కమిటీల ఏర్పాటుకు ఆదేశం
- జూలైలో పార్టీ నేతలు, కార్యకర్తలకు నాయకత్వ శిక్షణా శిబిరాలు
- వచ్చే వారమే 'అన్నదాత సుఖీభవ' పథకం ప్రారంభం
- 'తల్లికి వందనం' నిధులు విడుదల, తల్లిదండ్రుల హర్షం



**అమరావతి - సూర్య వాస్తవం, జూన్ 13**

కూటమి ప్రభుత్వ పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా, ఈ నెల 23వ తేదీ నుంచి నెల రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరుతో ఇంటింటికీ విజయయాత్ర నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ యాత్ర ద్వారా... ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన విజయాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నేతలు, గ్రామస్థాయి కార్యకర్తలతో శుక్రవారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ విజయ యాత్రలో నాయకుల నుంచి కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ పాల్గొని, ప్రభుత్వ కార్యక్రమాల గురించి ప్రచారంచేయడంలో పోటీపడాలని ముఖ్యమంత్రి కోరారు. "మొదటి ఏడాది మనం ఏం చేశామో చెప్పడంతో పాటు, ప్రత్యర్థులు చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలి. మనం సాధిస్తున్న విజయాలు చూసి తట్టుకోలేకనే వారు మహిళలను అవమానించడం, దాడులకు దిగడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు" అని చంద్రబాబు అన్నారు. మహానాడు విజయ వంతమైందని విశ్రాంతి తీసుకోవద్దని, పార్టీ సంస్థాగత కమిటీల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని,

- మిగతా 2లో..



### సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేనికి

## సుప్రీంకోర్టులో భారీ ఊరట

- కొమ్మినేనిని వెంటనే విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశం
- విడుదలకు సంబంధించిన నిబంధనలను ట్రయల్ కోర్టు పర్యవేక్షిస్తుందన్న ధర్మాసనం
- భవిష్యత్తులో మరోసారి అలాంటి వ్యాఖ్యలు చేయవద్దని కొమ్మినేనికి హెచ్చరిక

2లో



### నేడు పిడుగులతో

## కూడిన వర్షాలు

- ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు
- చాలా ప్రాంతాల్లో మేఘావృతం, పిడుగులతో వానలు
- కొన్నిచోట్ల తేలికపాటి నుండి మోస్తరు, అక్కడక్కడా భారీ వర్షాలు
- మరో రెండు రోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశం
- ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఏపీఎస్‌డీఎంఏ సూచన

2లో

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సాయం

- 'తల్లికి వందనం'పై మీ రూల్సే పాటిస్తున్నాం.. మమ్మల్ని ప్రశ్నించే హక్కు మీకెక్కడిది?
- మంత్రి నారా లోకేశ్
- 'తల్లికి వందనం' కింద 67.27 లక్షల విద్యార్థులకు రూ.8,745 కోట్లు
- గత సర్కారు కన్నా ఏటా రూ.3,205 కోట్లు అధికంగా కేటాయింపు
- విద్యా రంగంలో కీలక సంస్కరణలు, వన్ క్లాస్-వన్ టీచర్ విధానం
- ఫిర్యాదుల కోసం మనమిత్ర వాట్సాప్, సచివాలయాల్లో అవకాశం



**అమరావతి-సూర్య వాస్తవం, జూన్ 13**

తల్లికి వందనం పథకానికి సంబంధించి గత ప్రభుత్వం ఏ నిబంధనలైతే అమలు చేసిందో, అవే నిబంధనలను తాము కూడా పాటిస్తున్నామని, కాబట్టి ఈ పథకంపై తమను ప్రశ్నించే నైతిక హక్కు వైసీపీ వాళ్లకు లేదని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. 'బాబు సూపర్ సిక్స్' హామీల్లో భాగంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'తల్లికి వందనం' పథకం కింద 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లను జమ చేసినట్లు ఆయన వెల్లడించారు. శుక్రవారం ఉండవల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లోకేశ్ ఈ వివరాలను ప్రకటించారు.

*గత విద్యాశాఖ మంత్రికి ఏం తెలుసు?*

గత విద్యాశాఖ మంత్రికి కనీస పరిజ్ఞానం కూడా లేదని, యూడైస్ డేటాలో ప్రీప్రైమరీ, ఎల్‌కేజీ, యూకేజీ పిల్లల వివరాలు కూడా కలిపి తప్పుడు లెక్కలు చూపారని లోకేష్ ఆరోపించారు. "తల్లికి వందనం పథకానికి గత ప్రభుత్వం విధించిన అవే నిబంధనలను, అవే అర్హతలను తాము పాటిస్తున్నప్పుడు,

- మిగతా 2లో..


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# గుజరాత్ విమాన ప్రమాదం తీవ్ర వేదన కలిగించింది

- టేకాఫ్ అయినా కొద్ది నిమిషాలకే విమానం కూలిపోవడం బాధాకరం
- మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి
- ఎన్. ఆరిఫ్ అలీ, సూర్యవాస్తవం దినపత్రిక చైర్మన్



అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 13: అహ్మదాబాద్ నుండి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం కూలిపోయి పలువురు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర మనోవేదనకు గురిచేసిందని తెలిపారు సూర్య వాస్తవం దినపత్రిక చైర్మన్, ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎన్. ఆరిఫ్ అలీ తెలియజేశారు. శుక్రవారం నాడు ఆయన మాట్లాడుతూ...గుజరాత్ లో జరిగిన విమాన ప్రమాదం లొమరణించిన వారికి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.మరణించిన వారి కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా అండగా ఉండాలని ఇలాంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఫ్రీ హోల్డ్ ప్రభుత్వం స్పష్టత ఉన్నట్లా... లేనట్లా...

(మొదటిపేజీ తరువాయి)

రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన పూర్తి చెల్లిస్తేనే తప్ప తాము రాసి ఇవ్వమని ఇలా ఒకరినొకరు గొడవలు పడుతూ స్టేషన్లో చుట్టూ తిరుగుతూ పంచాయతీలు చేసుకుంటూ చివరకు చాలామంది కొనుగోలుదారులు కూడా ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి కూడా నెలపొందని పలువురు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఫ్రీ ఓల్డ్ భూములపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చిందంటే అటు రైతులు ఇటు కొనుగోలుదారులు ఇరువురు కూడా ఒక కొలిక్కి వచ్చి వ్యాపారాలు చేసుకునేందుకు సులువుగా ఉంటుందని పలువురు కోరుతున్నారు ప్రభుత్వం త్వరలో ఫ్రీ హెూల్డ్ బై స్పష్టత ఇవ్వనట్లయితే తమకు విషయం తాగి ఆత్మహత్య చేసుకోవాల్సిందే తప్ప మరో దారి లేదంటూ పేర్కొంటున్నారు. ఇప్పటికైనా కుటుంబ ప్రభుత్వం ఆలోచించి ఫ్రీ హోల్డ్ భూములపై వెంటనే ఏదో ఒక నిర్ణయం తీసుకొని స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత ఎంతైనా లేకపోలేదని పలువురు కోరుతున్నారు

## ఆక్రమణలు తొలగించండి



(మొదటిపేజీ తరువాయి)

పరిశీలించి, చెరువు కబ్జాపై కలెక్టర్ సారు... స్పందించండి అన్న కథనం శుక్రవారం సూర్య వాస్తవం దిన పత్రికలో ప్రతిరితమైన సంగతి పాఠకులకు తెలిసిందే. సూర్య వాస్తవం జిల్లా ఎడిషన్ ఫస్ట్ పేజీలో ప్రచురిత మైన 'కలెక్టర్ సారూ... స్పందించండి' అనే వార్తా కథనంపై స్పందించిన మదనపల్లె తహశీల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం సూరయ్య చెరువును సిబ్బందితో వెళ్లి సందర్శించారు. మండల, విలేజ్ సర్వేయర్లతో చెరువును కొలిపించి కబ్జా అయినట్లు గుర్తించారు. అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని కబ్జా రాయుడు జబ్బల శ్రీనివాసులను ఆదేశించినట్లు తహశీల్దార్ తెలిపారు. సూరయ్య చెరువు ఆక్రమణలపై నివేదికను సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ కు అందజేయ నున్నట్లు చెప్పారు.

## ప్రజల దృష్టి మరల్చేందుకే చంద్రబాబు కృత్రిమ వివాదం సృష్టించారు

(మొదటిపేజీ తరువాయి)

అబద్ధాలు, మోసాలతో కూడిన పాలననుంచి మళ్లించడానికి, తాను చేయని వ్యాఖ్యలను కొమ్మినేనికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్‌ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారు. వాటిని పట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారు, ఆస్తులను ధ్వంసం చేశారు. మహిళల నిరసన పేరుతో ఒక ముసుగు వేసుకుని సాక్షి మీడియా యూనిట్ ఆఫీసులమీద, కార్యాలయాలమీద అరాచకంగా దాడులు చేయించారు. మీడియా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు.

చంద్రబాబుగారు తన తప్పును తెలుసుకోకుండా ఇంకా ఆ వ్యాఖ్యలను వైసీపీకి, సాక్షి మీడియాకు ఆపాదిస్తూ జుగుప్సాకరంగా మాట్లాడ్డంతోనే ఆయన రాజకీయ లబ్ధికోసం ఈ కుట్రపన్నారని అర్థం అవుతోంది. యాంకర్‌గా వ్యవహరించిన కొమ్మినేని గారికి విశ్లేషకుడి వ్యాఖ్యలతో ఏం సంబంధం అంటూ? ఇవాళ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ చంద్రబాబు కుట్రను బద్దలు చేసింది, ఎండగట్టింది. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ అరెస్టుల అంశం మరోసారి దేశం దృష్టికి వెళ్లింది. వక్రీకరణలు, అబద్ధాలు ఎల్లకాలం చెల్లుబాటు కావు.... సత్యమేవ జయతే" అంటూ జగన్ పేర్కొన్నారు.

## 23 నుంచి ఇంటింటికీ

# 'తొలి అడుగు' విజయయాత్ర

(మొదటిపేజీ తరువాయి)

పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి కమిటీలలో సముచిత స్థానం కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. 'కుటుంబ సాధికార సారథి'లో చురుగ్గా ఉన్నవారికే పార్టీలో పదవులు లభిస్తాయని, కార్యకర్తలు నిత్యం చైతన్యవంతంగా ఉండాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

*'సంక్షేమ పథకాల జోరు, ఆర్థిక క్రమశిక్షణ'*

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేశామని, ఎంతమంది పిల్లలున్నా ప్రతి విద్యార్థికి లబ్ధి చేకూరేలా నిధులు విడుదల చేశామని సీఎం తెలిపారు. "మొత్తం 67.27 లక్షల మంది విద్యార్థులకు గాను, తల్లుల ఖాతాల్లోకి రూ.13,000 చొప్పున, పాఠశాలల అభివృద్ధికి రూ.2,000 చొప్పున జమ చేస్తున్నాం. ఈ పథకం కింద రూ.8,747 కోట్లు కేటాయించాం. గత ప్రభుత్వం 42 లక్షల మందికి మాత్రమే ఈ పథకాన్ని వర్తింపజేసి రూ.5,540 కోట్లు ఖర్చు చేస్తే, మనం అదనంగా 25 లక్షల మందికి లబ్ధి చేకూరుస్తూ, ఏటా రూ.3,205 కోట్లు ఎక్కువగా ఖర్చు చేస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు. నలుగురు పిల్లలు ఉన్న తల్లికి రూ.52,000 అందుతాయని, ఇంత పారదర్శకంగా పథకాన్ని అమలు చేస్తున్నా కొందరు బుద్ధి, జ్ఞానం లేకుండా విమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఈ నెల 20వ తేదీన ప్రారంభిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద ఏటా రూ.34 వేల కోట్లు అందిస్తున్నామని, అన్నా క్యాంటీన్ల ద్వారా ఇప్పటికే 4 కోట్ల భోజనాలు సరఫరా చేశామని గుర్తుచేశారు.

*యోగా దినోత్సవానికి భారీ ఏర్పాట్లు, పార్టీ కార్యకర్తలకు శిక్షణ*

రాష్ట్రంలో 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని, ఈ నెల 21న విశాఖపట్నంలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని 5 లక్షల మందితో నిర్వహించనున్నామని సీఎం తెలిపారు. అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది యోగాలో పాల్గొనేలా లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటికే 2.21 కోట్ల మంది రిజిస్టర్ చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. "యోగాను జీవితంలో భాగం చేసుకోవాలి. ఆరోగ్యకరమైన, సంపన్నమైన, సంతోషకరమైన సమాజ నిర్మాణమే మన లక్ష్యం. రేపు (శనివారం) లక్ష చోట్ల యోగా దినోత్సవ సన్నాహక కార్యక్రమాలు జరుగుతాయి" అని వెల్లడించారు.

జూలై నుంచి పార్టీ కార్యకర్తలు, నాయకులకు నాయకత్వ శిక్షణా శిబిరాలు నిర్వహిస్తామని, కార్యకర్తలను సమర్థవంతమైన నాయకులుగా తీర్చిదిద్దుతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అధికారంలో లేనప్పుడు కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారని, ఎమ్మెల్యేలు కూడా ప్రతిరోజూ పార్టీ కార్యక్రమాలకు కొంత సమయం కేటాయించి, ప్రజలతో మమేకమవ్వాలని సూచించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సాయం

(మొదటిపేజీ తరువాయి)

తమను ప్రశ్నించే అర్హత, హక్కు వారికి ఎక్కడిది?" అని లోకేశ్ నిలదీశారు. గత ప్రభుత్వ విధానాలనే అనుసరిస్తున్నందున, ఈ పథకం అమలుపై విమర్శలు చేసే ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలని ప్రతిపక్షానికి హితవు పలికారు.

*అర్హులందరికీ సాయం, పారదర్శకతకు పెద్దపీట*

తల్లికి వందనం పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు. ఒకటో తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు పాఠశాలలు, కళాశాలల్లో చేరిన తర్వాత కూడా వారి తల్లుల ఖాతాల్లోకి నిధులు జమచేస్తామని తెలిపారు. తల్లి లేని పిల్లలకు తండ్రి లేదా సంరక్షకుల ఖాతాల్లో, అనాథాశ్రమాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ల ద్వారా నిధులు చేరతాయని స్పష్టం చేశారు. నిధుల జమలో ఏవైనా సమస్యలుంటే జూన్ 26 వరకు 'మనమిత్ర' వాట్సాప్ ద్వారా లేదా గ్రామ, వార్డు సచివాలయాల్లో సంప్రదించి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. కొన్ని ఖాతాలు యాక్టివ్‌గా లేకపోవడం వల్ల నిధులు వెనక్కి వచ్చాయని, వారికి ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందించి, ఖాతాలను యాక్టివేట్ చేయించుకున్న వెంటనే నిధులు జమచేస్తామని వివరించారు.

*గత ప్రభుత్వం కంటే భారీగా నిధులు, లబ్ధిదారులు*

ఈ పథకం ద్వారా సుమారు 30 లక్షల మంది బీసీ, 12 లక్షల మంది ఎస్సీ, 4.26 లక్షల మంది ఎస్టీ విద్యార్థుల తల్లులతో పాటు ఇతర వర్గాలకు కూడా ప్రయోజనం కలుగుతుందని లోకేష్ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం 'అమ్మఒడి' కింద 42 లక్షల మంది విద్యార్థులకు ఏటా రూ.5,540 కోట్లు కేటాయిస్తే, తమ కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మందికి రూ.8,745 కోట్లు అందించిందని పోల్చి చూపారు. దీనివల్ల ఏటా రూ.3,205 కోట్లు, ఐదేళ్లలో మొత్తం రూ.16,000 కోట్లు అదనంగా తల్లుల ఖాతాల్లోకి జమ అవుతాయని ఆయన సగర్వంగా ప్రకటించారు.

*విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు*

విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని లోకేష్ పేర్కొన్నారు. పాఠశాలలు తెరిచిన తొలిరోజే 80శాతం విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్కూల్ కిట్‌లు (పుస్తకాలు, యూనిఫాం, బ్యాగ్, షూస్, సాక్స్) అందజేశామని, మిగిలిన వారికి ఈ నెల 20వ తేదీలోగా పంపిణీ పూర్తి చేస్తామన్నారు. గతంలో నిలిపేసిన ఇంటర్ విద్యార్థులకు కూడా ఈ ఏడాది ఏప్రిల్‌లోనే కిట్లు పంపిణీ చేశామని గుర్తు చేశారు. మధ్యాహ్న భోజన పథకంలో సన్నబియ్యం పంపిణీని ఇప్పటికే ప్రారంభించామని, రాష్ట్రవ్యాప్తంగా 9,600 పాఠశాలల్లో 'వన్ క్లాస్-వన్ టీచర్' విధానం అమలు చేస్తున్నామని, ఇది గతంలో కేవలం 1,200 పాఠశాలలకే పరిమితమై ఉండేదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలన్నింటికీ ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, గ్యారెంటీడ్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) ద్వారా విద్యా ప్రమాణాలు గణనీయంగా పెంచుతామని చెప్పారు.

*ఉపాధ్యాయుల బదిలీలు, ప్రభుత్వ బడులపై నమ్మకం*

ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ కొంత ఆలస్యమైందని, అయితే సోమవారం (జూన్ 16) నాటికి ఇది పూర్తవుతుందని లోకేశ్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఏడాది తిరిగేలోగా 'ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్' అంటే ఏమిటో చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## నేడు పిడుగులతో కూడిన వర్షాలు

- ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు
- చాలా ప్రాంతాల్లో మేఘావృతం, పిడుగులతో వానలు
- కొన్నిచోట్ల తేలికపాటి నుండి మోస్తరు, అక్కడక్కడా భారీ వర్షాలు
- మరో రెండు రోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశం
- ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఏపీఎస్‌డీఎంఏ సూచన

**అమరావతి-సూర్య వాస్తవం, జూన్ 13:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) వర్ష సూచన వెలువరించింది. ఉపరితల ఆవర్తనం మరియు ద్రోణి ప్రభావం కారణంగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపింది. దీని ఫలితంగా, శనివారం (రేపు) రాష్ట్రవ్యాప్తంగా ఆకాశం మేఘావృతమై ఉంటుందని, పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కొన్నిచోట్ల చెదురుమదురుగా భారీ వర్షాలు కూడా నమోదయ్యే సూచనలు ఉన్నాయని ఏపీఎస్‌డీఎంఏ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఏపీఎస్‌డీఎంఏ డైరెక్టర్ ప్రఖర్ జైన్ స్పందిస్తూ... ద్రోణి ప్రభావం వలన రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. వర్షాల సమయంలో ప్రజలు బయటకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ స్తంభాలు, చెట్ల కింద నిలబడరాదని ఆయన సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రభుత్వం కూడా అన్ని రకాల సహాయక చర్యలకు సిద్ధంగా ఉందని ప్రఖర్ జైన్ భరోసా ఇచ్చారు.

## బ్లాక్ బాక్స్ ఆచూకీ లభ్యం

**హైదరాబాద్ -సూర్య వాస్తవం, జూన్ 13:**

గుజరాత్‌లోని అహ్మదాబాద్ విమాన ప్రమాదం విషయం తెలిసిందే. లండన్‌కి వెళ్తున్న ఎయిర్ ఇండియా టేకాఫ్ అయిన కొన్ని నిమిషాల్లోనే కుప్పకూలింది. అయితే, ఇప్పుడు ప్రమాదానికి కారణాలపై దర్యాప్తు ప్రారంభమైంది. ఈక్రమంలో దర్యాప్తు అధికారులు ఎట్టకేలకు బ్లాక్ బాక్స్ ఆచూకీని కనిపెట్టారు. ప్రమాద సంఘటనలో ఓ భవనం పరిసర ప్రాంతాల్లో ఆ బాక్స్ ఆచూకీని అధికారులు కనిపెట్టారు. డిజిటల్ ఫ్లైట్ డేటా రికార్డర్‌ను సాధారణంగా బ్లాక్ బాక్స్ అని పిలుస్తారు. దీంతో అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి అసలు కారణాలు తెలియనున్నాయి. సహజంగా బ్లాక్ బాక్సులు అత్యంత దృఢంగా ఉంటాయి. ఎలాంటి ప్రమాదానైనా తట్టుకుంటాయి. ప్రకాశవంత మైన నారింజ కలర్‌లో ఉండే ఈ బాక్స్ పేలుళ్లు, మంటలు, నీటి పీడనాన్ని, హై స్పీడ్ క్రాష్‌లను తట్టుకుంటుంది. 25 గంటల సమాచారాన్ని నిల్వ చేస్తుంది. బ్లాక్ బాక్స్ అనేది విమాన పనితీరు, పైలట్ల మధ్య సంభాషణలను రికార్డ్ చేసే ఒక పరికరం. ఫ్లైట్ డేటా రికార్డర్, కాక్ పిట్ వాయిస్ రికార్డర్ రెండు భాగాలను బ్లాక్ బాక్స్‌గా పరిగణిస్తారు. ఫ్లైట్ డేటా రికార్డర్ విమానం ఎంత ఎత్తులో ఉంది..? ఎంత వేగంతో ప్రయాణిస్తుంది..?, ఫ్లైట్ కంట్రోల్స్ పనితీరును రికార్డ్ చేస్తుంది. ఫ్లైట్ డేటా రికార్డర్ ఎత్తు, వేగం, ఇంజిన్ థ్రస్ట్, ఫ్లైట్ పాత్ డేటాతో సహా కీలకమైన టెక్నికల్ పెరామీటర్స్‌ని నమోదు చేస్తుంది. ఇక కాక్ పిట్ వాయిస్ రికార్డర్ పైలట్ల మధ్య సంభాషణలు, ఏటీసీ నుంచి వచ్చే ఆదేశాలు వంటి వాటిని సేకరిస్తుంది.

## సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేనికి సుప్రీంకోర్టులో భారీ ఊరట

- కొమ్మినేనిని వెంటనే విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశం
- విడుదలకు సంబంధించిన నిబంధనలను ట్రయల్ కోర్టు పర్యవేక్షిస్తుందన్న ధర్మాసనం
- భవిష్యత్తులో మరోసారి అలాంటి వ్యాఖ్యలు చేయవద్దని కొమ్మినేనికి హెచ్చరిక



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం, జూన్ 13**

సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. సాక్షి ఛానల్‌లో అమరావతి మహిళలను కించపరిచేలా చర్చా కార్యక్రమం నిర్వహించి, అనుచిత ప్రశ్నలు వేశారన్న ఆరోపణలపై అరెస్టయిన ఆయనను తక్షణమే విడుదల చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అయితే, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం చేయవద్దని ధర్మాసనం ఆయనను గట్టిగా హెచ్చరించింది. తన అరెస్ట్ ను సవాల్ చేస్తూ కొమ్మినేని శ్రీనివాసరావు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం, ఆయనకు అనుకూలంగా తీర్పు వెలువరించింది. కొమ్మినేనిని విడుదల చేయాలని ఆదేశిస్తూ, బెయిల్ మంజూరు చేసింది. కొమ్మినేని విడుదలకు సంబంధించిన అన్ని నిబంధనలు, ప్రక్రియలను సంబంధిత ట్రయల్ కోర్టు చూసుకుంటుందని జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్ లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా కొమ్మినేని తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే వాదనలు వినిపిస్తూ... సాక్షి ఛానల్ లో చర్చ సందర్భంగా కొమ్మినేని మహిళల పట్ల ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని... చర్చలో పాల్గొన్న ఒక ప్యానలిస్ట్ ఆ వ్యాఖ్యలు చేశారని కోర్టుకు తెలిపారు. దీంతో కోర్టు స్పందిస్తూ... పిటిషనర్ చేయని వ్యాఖ్యలకు ఆయనను ఎలా అరెస్ట్ చేస్తారని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గిని ప్రశ్నించింది. దీనికి సమాధానంగా రోహత్గి స్పందిస్తూ... ప్యానలిస్ట్ అనుచిత వ్యాఖ్యలు చేస్తుండగా ఆయనను ప్రోత్సహించేలా కొమ్మినేని వ్యవహరించారని... గట్టిగా నవ్వుతూ ఉన్నారని చెప్పారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం... కొమ్మినేనికి అనుకూలంగా తీర్పును వెలువరించింది. ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఇతరులు చేసిన తప్పుకు ఆయనను అరెస్ట్ చేయడం సరికాదని స్పష్టం చేసింది.

## సంపాదకీయం

### అంతులేని విషాదం వెనుక.....



అహ్మదాబాద్ నుంచి లండన్ గాత్విక్ వెళుతున్న ఎయిర్ ఇండియా విమానం గురువారం మధ్యాహ్నం కుప్పకూలింది. ప్రమాదానికి గల కారణాలపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటనా రాలేదు. అయితే, విమానం టేకాఫ్ సమయంలో వింగ్ ఫ్లాప్‌లు సమస్యగా ఉండొచ్చని విమానయాన నిపుణులు చెప్పారు. విమానం దిగుతున్నట్లు, అది నేలను తాకినప్పుడు పెద్ద పేలుడు సంభవించినట్లు చూపిస్తుంది. విమానయాన నిపుణుడు జెఫ్రీ థామస్ మాట్లాడుతూ "నేను వీడియోను చూసినప్పుడు, చక్రాలు ఇంకా బయట ఉన్నాయి, కానీ ఫ్లాప్‌లు లోపలికి వెళ్లాయి" అని అన్నారు."ఇది వింతగా ఉంది. ఎందుకంటే విమానం పైకి లేవడానికి సాయం కోసం ఫ్లాప్‌లను సాధారణంగా టేకాఫ్ తర్వాత కొంత సమయం పాటు బయట ఉంచుతారు" అని జెఫ్రీ అన్నారు. చక్రాలు సాధారణంగా 10-15 సెకన్ల తర్వాత లోపలికి వెళ్తాయి. తర్వాత 10-15 నిమిషాలలో ఫ్లాప్‌లను నెమ్మదిగా లోపలికి లాగుతారు" అని ఆయన అన్నారు. మరో నిపుణుడు టెర్రీ టోజర్ మాట్లాడుతూ "వీడియోను చూసి చెప్పడం కష్టం, కానీ ఫ్లాప్‌లు విచ్చుకుని ఉన్నట్లు కనిపించడం లేదు. విమానం సరిగ్గా టేకాఫ్ కాలేకపోవడానికి అదే కారణం కావచ్చు" అని అన్నారు."ఫ్లాప్‌లను సరిగ్గా సెట్ చేయకపోతే, అది మానవ తప్పిదం కావచ్చు. కానీ, వీడియో దానిని నిరూపించేంత స్పష్టంగా లేదు" అని మాజీ పైలట్, బకింగ్‌హామ్‌షైర్ న్యూ యూనివర్సిటీలో సీనియర్ లెక్చరర్ అయిన మార్కో అన్నారు. లండన్‌కు టేకాఫ్ అయిన ఎయిర్ ఇండియా విమానం రెండు ఇంజిన్లు పనిచేయకపోవడంతో మేడే కాల్ చేశారు. వెంటనే అది నియంత్రణ కోల్పోయిన మెడికల్ కాలేజీ హాస్టల్ బిల్డింగ్ మీద కూలింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 242 మందిలో ఒక్క ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడ్డాడు. మెడికల్ కాలేజీలో లంచ్ టైం కావడంతో చాలా మంది మెడికోలు తినడానికి వచ్చారు. అదే సమయంలో విమానం కూలడంతో మంటలు చెలరేగి దట్టమైన పొగ ఆ ప్రాంతాన్ని కమ్మేసింది. ఈ ప్రమాదంలో మెడికల్ కాలేజీ హాస్టల్లోని 24 మంది మెడికోలు సైతం ప్రాణాలు కోల్పోయారు. మృతుల వివరాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రమాదానికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ సంఘటనపై ఎయిర్ ఇండియా తీవ్ర విచారం వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం చేస్తామని హామీ ఇచ్చింది. అహ్మదాబాద్‌లోని సివిల్ హాస్పిటల్ పక్కన ఉన్న బిజె మెడికల్ కాలేజీ హాస్టల్‌పై విమానం కూలిపోయింది. భోజన సమయంలో ఈ సంఘటన జరిగింది, ఆ సమయంలో హాస్టల్‌లోని మెస్ ఏరియా వైద్య విద్యార్థులతో నిండి ఉంది. శిథిలాల ఫోటోలు మరియు వీడియోలు మరియు హాస్టల్‌పై ప్రమాదం యొక్క ప్రభావం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి, ఇది దేశవ్యాప్తంగా షాక్ మరియు దుఃఖాన్ని రేకెత్తిస్తోంది. మరోవైపు విమానయాన శాఖ తన దర్యాప్తును వేగంగా ప్రారంభించింది. విమాన ప్రమాదంపై దర్యాప్తుకు రంగంలోకి ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దిగింది. ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ ప్రొటోకాల్స్ ప్రకారం ప్రమాద ఘటనపై దర్యాప్తు ప్రారంభించింది. మరోవైపు వివిధ విభాగాల్లోని నిపుణులతో హై-లెవెల్ కమిటీ ఏర్పాటు చేసింది. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమిటీ అధ్యయనం చేయనుంది. అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దర్యాప్తులో సహాయం చేయడానికి యూకే నుంచి అధికారులు భారత్ వస్తున్నారు. ఇండియాలోని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరోకు సాయం చేయడానికి సిద్ధమని తాము అధికారికంగా చెప్పినట్లు యూకే ఎయిర్ యాక్సిడెంట్స్ ఇన్వెస్టిగేషన్ బ్రాంచ్ తెలిపింది. విమానంలో బ్రిటిష్ పౌరులు ఉన్నందున, యూకే బృందానికి దర్యాప్తులో నిపుణుల హోదా ఇవ్వనున్నారు."మేం నిపుణుల బృందాన్ని ఇండియాకు పంపుతున్నాం. ఈ విషాద సమయంలో ఈ ఘటనతో ప్రభావితమైన ప్రతి ఒక్కరి గురించి మేం బాధపడుతున్నాం" అని ఏఏఐబీ తెలిపిందిఅమెరికా దర్యాప్తు అధికారులు కూడా భారత్ రానున్నారు. యూఎస్ బృందానికి నాయకత్వం వహించనున్నట్లు, క్రాష్ దర్యాప్తుకు సహాయం చేయనున్నట్లు నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ (ఎన్‌టీఎస్‌బీ) ఎక్స్‌లో తెలిపింది. ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ (ఐసీఏవో) అంతర్జాతీయ ప్రోటోకాల్‌లకు అనుగుణంగా భారత ప్రభుత్వం అవసరమైన సమాచారాన్ని అందిస్తుందని పేర్కొంది. కూలిపోయిన విమానం బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్. ఇది అమెరికాలో తయారైంది. మరో వైపు ఈ ప్రమాదం 37 సంవత్సరాల క్రితం జరిగిన విమాన ప్రమాద జ్ఞాపకాలను తిరిగి తెచ్చింది. ఆ ప్రమాదంలో మొత్తం 137 మంది మరణించారు. ఈ ప్రమాదంలో బోయింగ్ 737-200 విమానం వాతావరణ పరిస్థితులు సరిగా లేకపోవడం వల్ల కూలిపోయింది. ఈ ప్రమాదంలో, విమానం నోబుల్ నగర్‌లోని ఒక పొలంలో కూలిపోయింది. ఈ ప్రమాదం భారత చరిత్రలో అత్యంత దారుణమైన విమాన ప్రమాదంగా భావిస్తారు. అది 1988 సంవత్సరం. నవంబర్ 19న, బోయింగ్ 737-200 విమానం అహ్మదాబాద్ విమానాశ్రయంలో ల్యాండ్ కావడానికి ప్రయత్నిస్తోంది. ఈ సమయంలో, వాతావరణం సరిగా లేకపోవడటం వల్ల, విమానం ల్యాండింగ్‌లో ఇబ్బందిని ఎదుర్కొంది. ఈ సమయంలో, ల్యాండ్ కావడానికి ప్రయత్నిస్తుండగా, విమానం విమానాశ్రయానికి సమీపంలోని నోబుల్ నగర్ సమీపంలోని వరి పొలంలో పడిపోయింది. ఇక్కడ విమానం నేలను ఢీకొట్టి కూలిపోయింది. ఈ ప్రమాదంలో, విమానంలో ఉన్న 135 మందిలో 133 మంది మరణించారు. 2 మంది ప్రాణాలతో బయటపడ్డారు. అహ్మదాబాద్ విమానాశ్రయం సమీపంలో జరిగిన ప్రమాదంలో చాలా మంది మరణించారు. ఈ ప్రమాదం 1988లో జరిగిన ప్రమాదాన్ని గుర్తు చేసింది. ఆ సంవత్సరం విమానం కూలిపోయినప్పుడు, విమానంలో 135 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదంలో 133 మంది మరణించగా, అద్భుతంగా ఇద్దరు వ్యక్తులు ప్రాణాలతో బయటపడ్డారు



# రైతుల అకౌంట్‌లో ఏడు వేలు

**విజయవాడ -సూర్య వాస్తవం, జూన్ 13**

రైతులకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు శుభవార్త తెలిపారు. అన్నదాత సుఖీభవ సాయాన్ని మూడు విడతల్లో అందిస్తామని, మొదటి విడతగా రూ.7 వేలు ఈ నెల 20న రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ఆయన ప్రకటించారు. అంతే కాకుండా, పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ఈ మేరకు కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పరికరాలు ఇవ్వలేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వాటిని అందిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చేసింది.. అన్నదాత సుఖీభవ పథకంపై క్లారిటీ వచ్చేసింది. రైతులకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు శుభవార్త చెప్పారు. అన్నదాత సుఖీభవ సాయాన్ని మూడు విడతల్లో ఇస్తామని.. పీఎం కిసాన్ పథకం కింద కేంద్రం ఇచ్చే రూ.2 వేలతో పాటుగా రాష్ట్రం వాటా రూ.5 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు ఈ నెల 20న అన్నదాత సుఖీభవ పథకం కింద మొదటి విడతగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు. మంత్రి ఏలూరు జిల్లా పెదవేగి మండలం వంగూరులో ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో రైతులకి వ్యవసాయ పరికరాలు ఇవ్వలేదని.. కూటమి ప్రభత్వం అధికారంలోకి రాగానే పరికరాలు ఇస్తున్నామన్నారు. దెందులూరు నియోజకవర్గం వంగూరులో స్థానిక శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ గారు,ఎన్డీయే కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. రైతుల సంక్షేమమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది రైతులకు అత్యంత ముఖ్యమైన పౌర్ణమి ఏరువాక పౌర్ణమి. రాబోవు ఖరీఫ్ లో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం. సన్న బియ్యం






రకాలను ఎక్కువగా పండించాలి. కౌలు రైతులకు బ్యాంకర్ల నుండి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపడుతున్నాం. వ్యవసాయంలో యాంత్రికరణ అవసరం , రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికపరమైనటువంటి ఇబ్బందులను ఎదుర్కొంటుంది అయినా కూడా రైతులకు 24 గంటల్లోనే ధాన్యం కొలుగోలు డబ్బులను వేస్తున్నాం. జూన్ 20న అన్నదాత సుఖీభవ తొలి పెడుతూ డబ్బులను రైతుల ఖాతాలో వేస్తాం' అంటూ ట్వీట్ చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు పెదవేగిలో కోకో, పామాయిల్ పంటలను పరిశీలించారు. రైతులు, కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. పామాయిల్ తరహాలోనే కోకో గింజల కొనుగోలుకు ఒక విధానం తీసుకుంటామన్నారు అచ్చెన్నాయుడు. పంట నాణ్యంగా ఉంటేనే మంచి ధర వస్తుందని.. కంపెనీలు చెప్పే మాటలు ఆచరణలో ఉండటం లేదని రైతులు మంత్రికి వివరించారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు రాయితీపై పరికరాలు ఇవ్వాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు. ఏలూరు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన 50 కిలోవాట్ల సోలార్ రూఫ్‌టాప్ ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు. చివరి ఆకు వరకు పొగాకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు మంత్రి అచ్చెన్నాయుడు. పొగాకు పంటకు బీమా పథకాన్ని మళ్లీ మొదలు పెట్టామన్నారు. అలాగే ప్రమాద బీమాను రూ.7 లక్షలకు పెంచామని, ప్రత్యేక నిధులతో వెంటనే పరిహారం అందేలా చూస్తామన్నారు. గ్రేడ్-ఏ రకం క్వింటాకు రూ.12 వేలు, గ్రేడ్-బీ రకం రూ.5,400 ధర నిర్ణయించామన్నారు. ఎెఅ, ఏఖఎ సంస్థలతో 20 వేల మిలియన్ కిలోల పొగాకు కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకున్నామని.. మార్క్‌ఫెడ్ ద్వారా 75 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలు చేస్తామన్నారు. రాష్ట్రంలో పొగాకు రైతులకు గిట్టుబాటు ధరకు కంపెనీలతో కొనుగోలు చేయించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే.. జగన్ విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పొగాకు రైతుల మధ్య పొగ పెట్టాలని చూస్తున్నారని.. రైతులు నాణ్యమైన పంటలు పండించి మంచి ధర పొందాలన్నారు.

# అమరావతిపై వైఖరి మారలేదా...

**అమరావతి -సూర్య వాస్తవం, జూన్ 13**

వైసీపీ అధినేత, ఆయన సన్నిహితులు మాత్రం రాజధాని మ్యాటర్‌లో తమ స్టాండ్ ఏంటో చెప్పకుండానే.. అనుచిత వ్యాఖ్యలతో ఇరకాటంలో పడిపోతున్నారు. కూటమి ప్రభుత్వం వన్ ఇయర్ పాలనను పూర్తి చేసుకుంది. వైసీపీ అపోజిషన్‌లోకి వచ్చి ఏడాది అవుతుంది. ఈ సంవత్సర కాలంలో పోరాడి నిలబడాల్సిన వైసీపీ ఇంకా అయోమయంలో పడిందా అంటే అవుననే టాక్ వినిపిస్తోంది. ఆ పార్టీ తప్పుల మీద తప్పులు చేస్తుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఎప్పుడు నిరసనలు చేయాలో..ఏ విషయంలో ఎప్పుడు ఎలా స్పందించాలో ఆలోచించకుండా..అడ్డగోలు నిర్ణయాలు, ఇష్టం వచ్చిన స్టేట్‌మెంట్లతో ఫ్యాన్ పార్టీ ఇంకా ఇరకాటంలో పడుతుందన్న ఒపీనియన్స్ వ్యక్తం అవుతున్నాయి. ఏ విషయంలో అయితే ఎక్కువగా గెలుక్కోవద్దో..అలాంటి ఇష్యూల్లోనే వైసీపీ అధినేత, ఆ పార్టీ నేతలు అవసరానికి మించి మాట్లాడుతుండటం.. ఫ్యాన్ పార్టీ క్యాడర్, లీడర్లను గందరగోళంలోకి నెట్టేస్తుందట. మామూలుగా అయితే అపోజిషన్‌లోకి వచ్చాక పార్టీ బలపడటం చూస్తుంటాం. కానీ వైసీపీ మాత్రం రివర్స్ గేర్‌లో వెళ్తుందన్న టాక్ వినిపిస్తోంది. ప్రతిపక్షం నుంచి బలపడి అధికారం దిశగా ఎదగాల్సిన వైసీపీ..అమరావతి డిబేట్ ఇష్యూను సమర్థించుకునే ప్రయత్నంతో ఇంకా ఇంకా కార్నర్ అయిపోయే పరిస్థితి కనిపిస్తోంది. లేటెస్ట్ కాంట్రవర్సీ అమరావతి దేవతల రాజధాని కాదు..మరో విధమైన రాజధాని అంటూ ఓ సీనియర్ జర్నలిస్ట్ కామెంట్ చేయడం..ఆ డిస్కస్ హోస్ట్‌గా ఉన్న మరో సీనియర్ జర్నలిస్ట్ దానిని వెంటనే ఆపకపోవడం ఇప్పుడు పెద్ద ఎత్తున విమర్శలకు, కేసులకు కారణమైంది. ఆ జర్నలిస్ట్ చేసిన కామెంట్సే దుమారం లేపుతున్నాయంటే..వైసీపీ ముఖ్యనేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన కామెంట్స్ మరింత ఇష్యూ అవుతున్నాయి. పిశాచాలు కూడా ఇలా చేయరేమో.? వారిని రాక్షసులు అని కూడా అనలేం. అందరూ కలిసి సంకరం అయినట్టుంది. ఇవన్నీ కలిసి తయారైన తెగ ఏదో ఒకటున్నట్టుంది. ఆ తెగ పూనుకుంటే మాత్రమే ఇలా చేయగలదు అంటూ సజ్జల చేసిన కామెంట్స్ దుమారం లేపుతున్నాయి. సజ్జలపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఏపీ





డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఫిర్యాదు చేయడంతో ఈ ఇష్యూ ఇంకా ఎటువైపు టర్న్ తీసుకుంటుందోనన్న సస్పెన్స్ అయితే కంటిన్యూ అవుతోంది. కుల వివక్షకు సంబంధించిన పదం వాడిన సజ్జలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద కేసు పెట్టారని కోరారు. ఇది ఇలా ఉంటే ఆ సీనియర్ జర్నలిస్ట్ అరెస్ట్‌పై వైసీపీ అధినేత జగన్ ట్వీట్ చేయడం కూడా చర్చనీయాంశంగా మారింది. జరుగుతోన్న..జరగబోయే నష్టాన్ని అంచనా వేయడంలో వైసీపీ థింక్ ట్యాంక్ కచ్చితంగా ఫెయిల్ అయిందనేది ఎనలిస్టుల అభిప్రాయం. మహిళలతో ముడిపడి ఉన్న ఇష్యూ..పైగా అమరావతి రాజధానిగా ఏపీ ప్రజల సెంటిమెంట్‌గా ఉంది.

అలాంటి సెన్సిటివ్ అంశాన్ని హ్యాండిల్ చేయడంలో ఫ్యాన్ పార్టీ విఫలమైందన్న టాక్ వినిపిస్తోంది. లాస్ట్‌కు ఇప్పుడు ఈ ఇష్యూలో వైసీపీ నేతలెవరూ స్పందించేందుకు మీడియా ముందుకు రాలేని పరిస్థితి. మొదటినుంచి మూడు రాజధానుల వ్యవహారంతో అమరావతి రైతులు వర్సెస్ జగనన్నట్టుగా రాజధాని ప్రాంతంలో పరిస్థితులు ఉన్నాయి. గత ఎన్నికల్లో రాజధాని అంశం వైసీపీకి ఓటమికి కారణమైవాటిల్లో ప్రధానమైంది. అమరావతి రైతుల విషయంలో జగన్ సర్కార్ వ్యవహరించిన తీరు, ఏపీకి రాజధానే లేకుండా చేశారన్న విమర్శలతో..ఎన్నికల్లో ఘోర పరాజయం కావాల్సి వచ్చింది. ఆ తర్వాత కూడా రాజధానిపై వైసీపీ తన స్టాండ్‌ను మార్చుకున్నట్లు కనిపించడం లేదు. ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏదైనా మిస్టేక్స్ చేస్తే ఎలానో సరి చేసుకుంటుంటాయి. కానీ వైసీపీ మాత్రం తెగే దాక లాగుతున్నట్లు కనిపిస్తోంది. ఇక ఆ పార్టీ నేతల్లో కొందరు అయితే అమరావతి ఒక్కటే రాజధాని అని చెప్పేస్తున్నారు. ప్రజలు అంతగా తీర్పు ఇచ్చాక మళ్లీ మూడు రాజధానుల జోలికి వెళ్లబోమని కూడా అంటున్నారు. కానీ వైసీపీ అధినేత, ఆయన సన్నిహితులు మాత్రం రాజధాని మ్యాటర్‌లో తమ స్టాండ్ ఏంటో చెప్పకుండానే..అనుచిత వ్యాఖ్యలతో ఇరకాటంలో పడిపోతున్నారు. లేటెస్ట్ ఎపిసోడ్ వైసీపీకి తీవ్ర నష్టం చేసేదే. సదరు జర్నలిస్ట్ అలాంటి వ్యాఖ్యలు చేయగానే దానికి సరైన వివరణ ఇస్తే వివాదం అంతటితో ముగిసిపోయే అవకాశం ఉండేది. కానీ సమర్థించుకునే ప్రయత్నం చేస్తుండటంతో వైసీపీపై నెగెటివ్ ఇంపాక్ట్ పడుతుంది. ఇలా ఫ్యాన్ పార్టీ వ్యూహాత్మక పొరపాటు టీడీపీకి అస్త్రంగా మారుతుంది. జరుగుతున్న పరిణామాలను ఎమోషన్‌తో కాకుండా ఎనలైజ్ చేసుకుని ముందుకు వెళ్తేనే వైసీపీకి మంచిదన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# విశాఖపట్నం రైల్వే జోన్, స్టేషన్‌కు మహర్దశ

**విశాఖపట్టణం-సూర్య వాస్తవం, జూన్ 13**

విశాఖపట్నం రైల్వే స్టేషన్ రూపురేఖలు మారనున్నాయి.. స్టేషన్ పునర్నిర్మాణ పనులకు అడ్డంకులు తొలగిపోయాయి. కాంట్రాక్టర్ కోర్టు వివాదం పరిష్కారం కావడంతో లైన్ క్లియర్ అయ్యింది. రైల్వే స్టేషన్‌లో పనులు చేపట్టేందుకు కొత్త కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించగా.. అక్టోబరు నుంచి పనులు ప్రారంభించనున్నారు. 2027 మే నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని 2022లో రైల్వే మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ బాధ్యతను ఆర్ఎల్‌డీఏకు అప్పగించారు.. అదే ఏడాది జూన్‌లో బిడ్డర్లతో సమావేశం కూడా నిర్వహించారు. ఈమేరకు అభివృద్ధి ఎలా చేయాలనే దానిపై ఆర్ఎల్‌డీఏ వివరించింది. ఆ తర్వాత ఆగస్టులో రూ.456 కోట్లతో బిడ్డింగ్ ఖరారు అయ్యింది. ప్రధాని నరేంద్రమోదీ మోదు చేతుల మీదుగా నవంబరు 2న వర్చువల్‌గా శంకుస్థాపన జరిగింది. రైల్వేస్టేషన్ పనుల్ని 36 నెలల్లో పూర్తి చేయాలని భావించారు.. ఈ ఏడాది నవంబరుకు ప్రాజెక్టు పూర్తి కావాల్సి ఉంది. ఇంతలో కాంట్రాక్టర్‌కు,




ఆర్ఎల్‌డీఏకు మధ్య కొన్ని సమస్యలు వచ్చాయి.. ఆ వెంటనే పంచాయితీ కోర్టుకు చేరడంతో పనులు ఆగిపోయాయి. ముంబై నుంచి వచ్చిన డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ ఈ కోర్టు కేసును పరిష్కరించడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో కొత్త కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించారు. అదనపు పనులతో కొత్త డీపీఆర్ తయారు చేసి ఢిల్లీకి పంపించారు. అక్కడ ఆమోదం ఆమోదం రాగానే అక్టోబరులో పనులు మొదలు పెట్టి 18 నెలల్లో పూర్తి చేయాలని భావిస్తున్నారు. ముందు రైల్వే స్టేషన్‌లోని ఎనిమిది ప్లాట్‌ఫారాలు పదికి పెంచాలని నిర్ణయించారు. తాజా ప్రతిపాదనల్లో వాటిని 14కి పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. కొత్తగా పెంచిన ప్లాట్‌ఫారాల కోసం జ్ఞానాపురం వైపు చెట్లను తొలగించారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్ పునర్నిర్మాణ పనులు 2027 మే నాటికి పూర్తయిపోతాయనే నమ్మకం ఉందన్నారు. విశాఖపట్నం ఎంపీ భరత్. కొత్త కాంట్రాక్టర్ వచ్చారని.. డీపీఆర్‌కు ఆమోదం వచ్చిన వెంటనే పనులు మొదలవుతాయన్నారు. ఈ పనుల్ని వేగంగా పూర్తిచేయాలని టార్గెట్ పెట్టుకున్నామన్నారు. ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కనస్ట్రక్షన్ (ఈపీసీ) పద్ధతిలో ఈ కాంట్రాక్టును ఇచ్చారన్నారు భరత్.

# నేడు యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్**

**తిరుపతి - సూర్య వాస్తవం, జూన్ 13:** తిరుపతి, జూన్ 13: జిల్లాలో నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు, యువత,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొనాలని, జూన్ 14న (నేడు) జిల్లాలోని అన్ని గ్రామాలలో, మండలాలలో,మున్సిపాలిటీలలో, జిల్లా ప్రధాన కేంద్రంలో నిర్వహించే యోగాంధ్ర ర్యాలీ, యోగా కార్యక్రమాలలో పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను పెద్ద ఎత్తున ప్రజలు ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు తదితర వారిని భాగస్వాములను చేసి విజయవంతం చేయాలని ప్రతి కుటుంబంలో యోగ ఒక భాగం కావాలని ఆ దిశలో అధికార యంత్రాంగం కృషి చేయాలని, జిల్లా కలెక్టర్ అందరు జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు తాసిల్దారులు తదితర అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో మన రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పలు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈనెల 14న జిల్లాలోని అన్ని గ్రామాలలో మండలాలలో డివిజన్లో మున్సిపాలిటీలలో జిల్లా ప్రధాన కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీలు, యోగ కార్యక్రమాలు




నిర్వహించాలని అన్నారు. అలాగే ఈనెల 17న శ్రీకాళహస్తి 18న తిరుపతి నందు 5,000 మందితో కార్యక్రమం 19 తేదీన సూళ్లూరుపేట నియోజకవర్గ బీవీ పాలెం నందు యోగాంధ్ర క్యాంపెయిన్ కార్యక్రమాల నిర్వహణ ఉంటుందని అలాగే జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి విద్యార్థిని విద్యార్థులకు యోగా పై పలు పోటీలను నిర్వహించాలని సూచించారు. యోగాంధ్ర కార్యక్రమాల సమన్వయం జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవి చేయాలని సూచించారు. డి ఎల్ డి వో లు వారి పరిధిలోని ఎంపీడీవోలు బాధ్యతగా కార్యక్రమంలో అంకితభావంతో భాగస్వాములు అయ్యేలా, పక్కాగా కార్యక్రమాల నిర్వహణ జరిగేలా వారికి సూచనలు ఇస్తూ, పర్యవేక్షించాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్లు వారి పరిధిలో యోగాంధ్ర కార్యక్రమాలు చక్కగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో యోగా కార్యక్రమాల నిర్వహణ నిర్వహించే వెటన్యూలు ఇన్చార్జి అధికారుల వివరాలను సత్వరమే అప్డేట్ చేయాలని తెలిపారు. యోగ కార్యక్రమాల ఫోటోలు వీడియోలు హెచ్డి క్వాలిటీ ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. యోగ కార్యక్రమంలో పాల్గొనే వారికి క్యూఆర్ కోడ్ ఉన్నటువంటి దాని ద్వారా వెన్యూ నందు పాల్గొనవచ్చు అని అన్నారు.

ర్యాలీ నిర్వహణలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ సమన్వయం చేసుకోవాలని అన్నారు. జిల్లా అధికారులు వారి కార్యాలయ సిబ్బంది అందరిని యోగ రిజిస్ట్రేషన్ చేయించాలని సూచించారు. రేపు నిర్వహించే యోగ కార్యక్రమాల ప్రాంతాలలో పబ్లిక్ అడ్రస్ సిస్టం, బ్యానర్, క్వాలిటీ జియో ట్యాగ్ ఫోటోలు, వీడియో రికార్డింగ్ ఏర్పాట్లు ఉండాలని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు, రేపటి కార్యక్రమం నిర్వహణ, జూన్ 21వ తేదీన నిర్వహించే కార్యక్రమానికి రిహార్సల్ అని తెలిపారు జిల్లాలో ప్రభుత్వ ప్రైవేటు ప్రదేశాలకు సంబంధించి సుమారు 6వేలు యోగా నిర్వహణ వెన్యూస్ ఉన్నాయని అన్నారు. యోగా పై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా వారి జీవితంలో ఒక భాగంగా యోగా ఉండేలా వారిని మోటివేట్ చేయాలని అన్నారు. జిల్లాలో యోగాంధ్ర 2025 కార్యక్రమాన్ని అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.



# మంత్రి ఎం.డి. ఫరూక్‌ను కలిసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**అమరావతి-సూర్య వాస్తవం, జూన్ 13:** రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎం.డి. ఫరూక్‌ను రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఇద్దరు మంత్రుల మధ్య పరస్పర అభినందనలు, శాఖల అభివృద్ధి పై చర్చలు జరిగాయి. రాష్ట్ర అభివృద్ధికి పరస్పర సహకారంతో కలిసి పని చేయాలనే సంకల్పాన్ని వారిరువురూ వ్యక్తం చేశారు.రాయచోటిలో నూతన షాది ఖానా నిర్మాణం, పాత ఈద్గా నందు మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ఇదివరకే బోర్ వేయించి మోటర్ బిగించి నీటి సౌకర్యం కల్పించారు. సదరు ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణం కొరకు మైనార్టీ శాఖ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్‌తో చర్చించడం జరిగింది.దీనిపై మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ వెంటనే స్పందించారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి వెంట తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,కుప్పం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడుగాజుల ఖాదర్బాషా ఉన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికే ఆడిట్ శిక్షణ

**- స్వయం సహాయక సంఘాల**
**ఆడిట్ శిక్షణను పర్యవేక్షించిన మునిసిపల్ కమిషనర్**






**గుత్తి-సూర్య వాస్తవం, జూన్ 13:** గుత్తి అర్బన్ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం,పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ - మెప్మా ఎం. డి ఆదేశాల మేరకు, అనంతపురం జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెకర్ సూచనల మేరకు గుత్తి మునిసిపల్ ఆఫీసు మెప్మా విభాగములో స్వయం సహాయక సంఘాల ఆడిట్ నిర్వహణ కొరకు జిల్లా డి.ఆర్.పి సత్య మూర్తి ద్వారా మెప్మా ఆర్.పి లకు శిక్షణ కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల ఆడిట్ శిక్షణను మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా పర్యవేక్షణ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతను సాధించుటకు,మహిళల లావాదేవీలు ఖచ్చితత్వం,ఎప్పటి కప్పుడు లావా దేవీల స్థితిని తెలుసు కొనుటకు ఆర్థికాభివృద్ధి సాధించుటలో మ హిళలు డిజిటల్ లావాదేవీలు వ్యాపార కార్యకలాపాలలో మెరు గుదల,ప్రతి సభ్యురాలిని వ్యాపా రవేత్తగా తీర్చిదిద్ది సామాజికంగా ఆర్థికంగా మహిళలు అభివృద్ధి చెందుటకుగాను ఈ ఆడిట్ ప్రా ముఖ్యత ఎంతో ఉంది కాబట్టి మెప్మా అధికారులకు,ఆర్.పి లకు సూచనగా ప్రభుత్వం కేటాయిం చిన షెడ్యూలు సమయంలో ఆడి ట్ ప్రోగ్రెస్ పూర్తి చేయించాలని క మీషనర్ బి.జబ్బార్ మియా ఆదే శించారు.ఈ కార్యక్రమంలో మెప్మా సి.ఓలు చంద్ర శేఖర్, సురేఖ, మెప్మా ఆర్.పిలు సిబ్బంది పాల్గొ న్నారు.

## 14న జిల్లావ్యాప్తంగా

# మాస్ యోగా నిర్వహించాలి

**- క్యూఆర్ కోడ్ ద్వారా పార్టిసిపెంట్స్ అటెండెన్స్ తప్పనిసరిగా నమోదు కావాలి**
**- జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్**



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం,జూన్ 13:**

ఈనెల 14న జిల్లావ్యాప్తంగా ప్రతి సచివాలయం పరిధిలో ఇప్పటికే గుర్తించిన ప్రదేశాలలో మాస్ యోగా కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో నిర్వహిస్తున్న యోగాంధ్ర 2025 మాసోత్సవాలలో భాగంగా... 14న జిల్లావ్యాప్తంగా నిర్వహించాల్సిన మాస్ యోగా కార్యక్రమ నిర్వహణపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు సబ్ కలెక్టర్లు ఆర్డిఓ తాసిల్దారులు ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డిఎల్డిఓలు, ఎంఈఓలు, యోగా మాస్టర్ ట్రైనర్లు, పంచాయతీ సెక్రటరీలు తదితరులతో జేసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో మే 21వ తేదీ నుంచి వివిధ రకాలుగా యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.

జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు జిల్లాలో మొత్తంగా 2.25 లక్షల మందితో యోగా నిర్వహించడమే మన లక్ష్యం. ఇందుకు గ్రామ వార్డు ప్రతి సచివాలయం పరిధిలో కనీసం 9 ప్రదేశాలను ఇప్పటికే గుర్తించడం జరిగిందని, వాటిని వెంటనే జియో టాగింగ్ చేయాలన్నారు. ఆయా ప్రదేశాలలో మరియు ప్రతి పాఠశాల, వసతి గృహాలు, కళాశాలలో 14న రెండవ శనివారం ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు మాస్ యోగా కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహించి విజయవంతం చేయాలని సూచించారు. ఇందుకు నేడే తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. యోగా శిక్షకులు, పాల్గొనే వారందరికీ తప్పనిసరిగా సమాచారం అందజేయాలన్నారు. తాసిల్దార్, ఎంపీడీ, పంచాయతీ సెక్రెటరీ, ఎంఈఓలు సమన్వయం చేసుకోవాలని, అలాగే పట్టణ ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్లు, వార్డు సెక్రటరీలు సమన్వయం చేసుకోవాలని చెప్పారు.

**సిటిజన్ ట్రైనింగ్ అటెండెన్స్ నమోదు..**

ఈ మెగా మాస్ యోగా కార్యక్రమంలో పాల్గొన్న పార్టిసిపెంట్స్ అందరిని క్యూఆర్ కోడ్ ద్వారా అటెండెన్స్ తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. జిల్లాలో జూన్ 2 నుంచి 9 వరకు జరిగిన మొదటి దశ అటెండెన్స్ ఇంకను 58 శాతం పూర్తి చేయాల్సి ఉందని, నేడే దానిని పూర్తి చేయాలని సూచించారు. అలాగే జూన్ 3 నుంచి చేపట్టిన రెండవ దశ అటెండెన్స్ కూడా వందశాతం పూర్తి చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా మొదటి రెండు దశలలో యాప్ లో అటెండెన్స్ ఏ విధంగా నమోదు చేయాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్లో సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నైదియాదేవి, డిఆర్ఓ మధుసూదన్ రావు, ఆర్డీవో శ్రీనివాస్, డిఆర్డిఏ, డ్వామా పీడీలు సత్యనారాయణ, వెంకటరత్నం, అడిషనల్ డిఎంహెచ్ఓ శైలజ, బీసీ వెల్ఫేర్ అధికారి సురేష్, సమాచార శాఖ డిపిఆర్ఓ పురుషోత్తం, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తాసిల్దార్లు, ఎంపీడీఓలు, ఎంఈవోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ సంబరాలు





**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం,జూన్ 13 :**అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలంలోని వంగిమళ్ళ గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా వీరబల్లి సింగిల్ విండో సొసైటీ ప్రెసిడెంట్ కల్లూరు రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు. పార్టీ వచ్చిన వెంటనే పింఛన్లు పెంచి మాట నిలుపుకున్నారన్నారు. ప్రస్తుతం తల్లికి వందనం, అన్నదాత పథకాలు కూడా అమలు చేయడం సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇవే కాకుండా రైతుల సంక్షేమంగా అన్నదాత ఇవ్వడం అభినందనీయమన్నారు. ఇంటిలో చదువుకున్న ప్రతి ఒక్కరికి 15వేలు ఇవ్వడం కూడా ఎంతో శుభ పరిణామం అన్నారు.. కార్యక్రమంలో వంగమల్ల తెదేపా నాయకులు, టి శేషారెడ్డి, ఏ శంకర్ రెడ్డి, డీ రామసుబ్బారెడ్డి. టి. రామ్మోహన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, మడక వెంకటరమణ, రామచంద్రారెడ్డి, నాగ సుబ్బారెడ్డి, చాను, రామ్మోహన్ రెడ్డి, రవికుమార్ రెడ్డి, గురవ శీను, రామయ్య, వేణు, ప్రసన్నకుమార్, పవన్ కుమార్, వెంకటరమణ, చింతాతి రామయ్య, కదరయ్య, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన పోరాటం చేసేది కమ్యూనిస్టులే : సీపీఐ



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, జూన్ 13:**సూర్య వాస్తవం పత్తికొండ టౌన్):- పేదలకు కూడు గుడ్డ గూడు తోపాటు సమ సమాజ స్థాపన లక్ష్యంగా ఆవిర్భవించిన ఎర్రజెండాను చేతబట్టి ప్రజల పక్షాన పోరాడుతున్న కమిస్టులు అంటే ప్రపంచ దేశాల్లోనే ఎంతో గుర్తింపు ఉందని కమ్యూనిస్టులు ఉండటం ఎంతో గర్వంగా ఉంటుందని సిపిఐ మండల కార్యదర్శి డి రాజా సాహెబ్ పేర్కొన్నారు పత్తికొండ పట్టణంలోని వీకే ఆదినారాయణ రెడ్డి కాలనీ శాఖ మహాసభలు శుక్రవారం నాడు నిర్వహించారు. ముందుగా ఆ పార్టీ జెండా ఆవిష్కరణ పార్టీ మండల కార్యదర్శి డి రాజా సాహెబ్ ఆవిష్కరించారు అనంతరం వి కే ఆదినారాయణ రెడ్డి శాఖ మహాసభలకు శాఖ కార్యదర్శి శంకర్ అధ్యక్షుల జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఐ మండల కార్యదర్శి డి రాజా సాహెబ్ మాట్లాడుతూ ....దేశంలో ఎన్నో పోరాటంలో సిపిఐ కీలక భూమిక పోషించిందని లక్షలాది ఎకరాలు పేదలకు పంచిన వేలాది గ్రామాలను విముక్తి చేసి వేలాదిమంది ప్రాణాలను అర్పించిన చరిత్ర సిపిఐ దక్కిందని బూర్జువా పార్టీలు స్వప్రయోజనాల అజెండా గా మిగతా రాజకీయ పార్టీలు పనిచేస్తాయని సిపిఐ ప్రజా శ్రేయస్సే కమ్యూనిస్టు లక్ష్యమని అన్నారు ప్రజా హక్కులను కాలరాస్తున్న పాలక పక్షులపై పోరాటం సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు

ఏడాది కూటమి పాలనలో ఏమి సాధించారో చెప్పాలి డబల్ ఇంజన్ సర్కార్ అని కేంద్రంలో రాష్ట్రంలో ఏడాది పాలనలో కూటమి ఏం సాధించారో ప్రజలు చెప్పాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మాటలు గారడితో కాలయాపన చేస్తూ నరేంద్ర మోడీ 2014 ఎన్నికల ముందు నల్లధనం వెలికితీత పన్నుల భారం తగ్గింపు ధరల నియంత్రణ ప్రతి అకౌంట్లో 15 లక్షలు డబ్బు ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు కల్పన వంటి వాగ్దానాలు అమలులో వైఫల్యం చెందిందని రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరుతో అధికారులకు వచ్చి ఏ ఒక్క పథకం కూడా పూర్తిగా అమలు చేయకుండా అమలు చేసినట్లు ప్రచారాలు ఆర్భాటం తప్ప చేసేది శూన్యమని వారన్నారు.

# భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వేసుకోవాలి

**- మండల వ్యవసాయాధికారి రమేష్ రెడ్డి**



**సిద్దవటం -సూర్య వాస్తవం, జూన్ 13** రైతులు పంటల సాగుకోసం ప్రభుత్వం ఇచ్చిన భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వేసుకోవడం వల్ల ఖర్చులు చాలా వరకు తగ్గించుకోవచ్చునని మండల వ్యవసాయాధికారి కె. రమేష్ రెడ్డి తెలిపారు. సిద్దవటం మండలంలోని వంతాటిపల్లె, టక్కోలు గ్రామాలలో శుక్రవారం ఆయన వరినారు మడులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరినాట్లు నాటే ముందు 20 కిలోలు జింక్ సల్ఫేట్ ను దుక్కిలో వేసుకోవాలన్నారు. ఇది వేసిన తరువాత 4 లేక 5 రోజుల వ్యవధిలో ఒక ఎకరాకు ఒక బస్తా డివిపి లేదా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (ఎస్ఎస్పి) దుక్కిలో ఒక ఎకరాకు 3 బస్తాలు వేసుకోవాలన్నారు.

వరినారు పీకే 10 రోజుల ముందు వరిలో కాండం తొలచు పురుగు, ఉల్లికోడు రాకుండా ఉండటానికి కార్బోఫిరాన్ 3జీ గుళికలు నారు మడిలో వేసుకోవాలన్నారు. ఇలా వేయడం వల్ల ప్రధాన పొలాల్లో ఈ తెగుళ్ల పంటను ఆశించదన్నారు. నారు పీకి నాటేప్పుడు నారు కొనలను తుంచి నాటాలన్నారు. ఎందుకంటే నారు కొన భాగంలో కాండం తొలుచు పురుగులు గుడ్లు పెట్టి ఉంటుందని, అది తుంచితే అక్కడే గుడ్లను నాశనం చేయవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టక్కోలు రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు వంశీ శివవణీంద్ర, రైతులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా ఇసుక తోలుకో.. డబ్బులు సంపాదించుకో..

**- బ్రిడ్జి కూలితే బాధ్యులెవ్వరు?**
**- పెన్నా బ్రిడ్జి సమీపంలోనే ఇసుక తవ్వకాలు**



**సిద్దవటం -సూర్యవాస్తవం, జూన్ 13:** బ్రిడ్జి కూలితే బాధ్యులెవ్వరు? అన్నది సిద్దవటం బ్రిడ్జి మీద ప్రయాణిస్తున్న ప్రయాణీకులు, సిద్దవటం ప్రజలు అధికారులకు వేస్తున్న ప్రశ్న ఇది..పెన్నా బ్రిడ్జి సమీపంలోనే కొందరు అక్రమార్కులు యదేచ్ఛగా ఇసుక త్రవ్వకాలకు పాల్పడుతుండడంతో బ్రిడ్జి పిల్లర్లు దిబ్బతిని కూలే అవకాశం ఉందనేది వారి ప్రశ్నలోని సారాంశం ఇది. అక్రమ సంపాదనకు కాదేది అనర్హం అన్న చందంగా ధనార్జనే ధ్యేయంగా కొందరు తెల్లవారురూము నుంచే సిద్దవటం పెన్నా బ్రిడ్జి సమీపంలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నా.. అధికారులు మాత్రం చేష్టలుడిగి చూస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. ఇసుక అక్రమ రవాణాను అరికడ్తామని పత్రికా సమావేశాల్లో నీతులు చెప్పే అధికారులు బ్రిడ్జి సమీపంలోనే ఇంత బహిరంగంగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా ఎందుకు మౌనంగా ఉన్నారో అనేది వంద డాలర్ల ప్రశ్న అని సిద్దవటంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బ్రిడ్జి సమీపం నుంచి వెళ్లే ఇసుక ట్రాక్టర్లు ప్రతి నిత్యం కడపకు వెళ్తున్నా..వాటిని ఆపేందుకు అధికారులకు ధైర్యం సరిపోవడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు చెక్ పెట్టకపోతే బ్రిడ్జి కూలే ప్రమాదం ఉందని సిద్దవటం ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ఇష్టానుసారంగా చెరువు మట్టి తరలింపు

**- చెరువుల్లో గుంతలు పెట్టారంటున్నా గ్రామస్తులు**
**- రెండు మూడు రోజులుగా చూసి చూడనట్లు రెవెన్యూ అధికారులు**





**అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం, జూన్ 13:** అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలంలోని తాటి గుంటపల్లె సమీపాన పిచ్చిగుంట పల్లె వద్ద గల చెరువులో గత రెండు మూడు రోజులుగా మట్టిని జెసిబి తో వందలాది ట్రిప్పులు పొలాలకు తోలు కొంటూ చెరువుల్లో పెద్ద పెద్ద గుంతలు పెడుతున్నారంటూ ఆ గ్రామ ప్రజలు వాపోయారు. చెరువులో మట్టి కొన్ని ట్రిప్పులు ఇంటి అవసరాలకు తోలుకుంటేనే ఎలాంటి చర్యలు తీసుకుంటారో రెవెన్యూ అధికారులు అందరికీ తెలిసిందే కానీ వందలాది ట్రిప్పులు గత కొన్ని రోజుల నుంచి పొలానికి తరలిస్తుంటే రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు ఉండడంపై అంతర్యం ఏమిటి అంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ఆ గ్రామ వీఆర్వో వీఆర్ఏ ఉన్నప్పటికీ మట్టి తరలిస్తూనే ఉండడంతో ఇక వారిపై చర్యలు తీసుకునేది ఎవరు అంటూ గ్రామ ప్రజలువాబోతున్నారు. చెరువుల్లో ఇలాంటి పెద్ద పెద్ద గుంతలు పెడితే వర్షాకాలంలో నీరు వచ్చినప్పుడు చెరువులోకి పశువులు నీళ్ల తాగేదానికి వెళ్లినప్పుడు పెద్ద గుంతలలో పడి చనిపోయే ప్రమాదం ఉందని ఆ ప్రాంతం ప్రజలు చెబుతున్నారు. అంతేకాకుండా చెరువుల్లో ఉన్నటువంటి వండ్రు మట్టిని సతవైన మట్టిని తీసుకెళ్లడం వల్ల తమ పొలాలకు వర్షాకాలంలో నీరు వచ్చినప్పుడు ఆ సతవ ఉండదని వారు వాపోతున్నారు. ఇదంతా కేవలం రెవిన్యూ అండదండలతోనే జరుగుతుందని లేనట్లయితే గ్రామ విఆర్ఓ వీఆర్ఏ ఎందుకు పట్టించుకోలేదు అంటూ సమీప గ్రామ ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని వందలాది ట్రిప్పులు మట్టిని తీసిన జెసిబి ని సీజ్ చేయడమే కాకుండా వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**వీఆర్వో వివరణ...**

చెరువులో మట్టిని తీసి పొలాలకు తోలుతున్నారంటూ ఆ గ్రామ వీఆర్ఓ సాగర్‌ను వివరణ కోరగా తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తమకు తెలియదని తాము కూడా ఆ ప్రాంతం నుంచే వచ్చి కొద్దిసేపు అయిందని అలా మట్టిని తరలిస్తూ ఉంటే వారిపై చర్యలు తీసుకుంటామని సమాధానం ఇచ్చారు.



# నిత్య జీవితంలో యోగా ఒక భాగం కావాలి

**- జిల్లా రెవిన్యూ అధికారి మధుసూదన్ రావు - వెలిగల్లు ప్రాజెక్టు జలాశయం పార్కులో ఘనంగా యోగాంధ్ర- 2025 జిల్లాస్థాయి కార్యక్రమం**



**అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం, జూన్ 13:**

ప్రతి వ్యక్తి నిత్య జీవితంలో యోగా ఒక భాగం కావాలని జిల్లా రెవిన్యూ అధికారి మధుసూదన్ రావు పేర్కొన్నారు.యోగాంధ్ర- 2025 జిల్లాస్థాయి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గాలివీడు మండలం వెలిగల్లు ప్రాజెక్టు జలాశయం సమీపంలోని పార్కులో పర్యాటక శాఖ, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం, ఆర్ అండ్ బి ఈ ఈ వాసుదేవ రెడ్డి లతో కలిసి జిల్లా రెవిన్యూ అధికారి మధుసూదన్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా జరుపుకోవడం జరుగుతుందని , కానీ ఈసారి జరిగే 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మన రాష్ట్రంలో విశాఖపట్నంలో జరుపుకోవడం ఒక ప్రత్యేకతను సంతరించుకుంటోందన్నారు. అందులో భాగంగా మన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఆదేశాల మేరకు మే 21 నుండి జూన్ 21 వరకు ప్రతి జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు.

ఇలాంటి మంచి కార్యక్రమాన్ని మనం ప్రారంభించి వదిలేయకుండా ప్రతినిత్యం యోగా కార్యక్రమాన్ని దినచర్యలో భాగంగా అలవాటుగా మార్చుకోవాలని చెప్పారు. అలాగే కుటుంబ పెద్దగా ఉన్నటువంటి వ్యక్తి యోగా చేస్తే వారి పిల్లలకు చిన్నప్పటినుండి అలవాటుగా మారుతుందని తెలిపారు. తద్వారా మీ ఆరోగ్యం,మీ కుటుంబం, సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమ ప్రారంభంలో గాలివీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాలకు చెందిన బాలికల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో అలరించినాయి. అనంతరం యోగా శిక్షకులు ఆధ్వర్యంలో దాదాపు 45 నిమిషాలు పాల్గొన్న వారందరూ యోగాసనాలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్, డ్వామా పీడీ వెంకటరత్నం, జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం, మండల స్పెషల్ అధికారి, తాసిల్దార్ భాగ్యలత, ఎంపీడీవో జవహర్ బాబు, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, వెలిగల్లు ఇరిగేషన్ సిబ్బంది, ఉపాధి సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నరు.






# ప్రభుత్వ ఆసుపత్రిలో
# ప్రపంచ రక్తదాన దినోత్సవం



**హిందూపురం టౌన్ -సూర్యవాస్తవం, జూన్ 13:** హిందూపురం పట్టణంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రపంచ రక్తదాన దినోత్సవంలో మునిసిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ... రక్తదానం అనేది ప్రతీ ఒక్కరూ చేయాల్సిన సామాజిక బాధ్యత రక్తం సరైన సమయంలో అందక పోవడం వల్ల ఎంతో మంది తమ ప్రాణాలను కోల్పో తున్నారు. రక్తదానంపై ఎప్పటికప్పుడు ప్రభుత్వాలు కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయి. రక్త దానం చేయడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని బలహీనంగా మారుతారని అందరికీ ఓ అపోహ ఉంది కానీ తప్పుడు అపోహ మాత్రమే రక్త దానం చేయడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలియజేశారు. రక్తదానం చేసిన వారికి మునిసిపల్ చైర్ పర్సన్ సర్టిఫికేట్లను పంపిణీ చేసారు. అనంతరం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్పిడిఓ సరస్వతి, సూపరింటెండెంట్ లింగన్న , డి సి హెచ్ ఓ తిప్పే నాయక్ , డా. చరణ్ కుమార్ ,డిప్యూటీ ఎమ్ ఆర్ ఓ మైనుద్దీన్ ,రిటైర్డ్ ఆర్ డీ ఓ విశ్వనాథ్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ ప్రవేశాల దరఖాస్తులకు ఆహ్వానం



**అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం, జూన్13:** వివిధ కారణాలవల్ల చదువు మానేసిన వారు పదో తరగతి, ఇంటర్ పూర్తి చేసేందుకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (ఏపీ ఓపెన్ స్కూల్) ద్వారా ప్రభుత్వం సువర్ణ అవకాశం కల్పించింది . ఈ సర్టిఫికెట్లకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల రెగ్యులర్ విద్యార్థులతో సమానమైన గుర్తింపు ఉంది. ఇక్కడ అర్హత పొందిన వారు ఎలాంటి ఉద్యోగానికైనా అర్హులే చదువుపై ఆసక్తి ఉండి ఓపెన్ స్కూల్ ద్వారా పది,ఇంటర్ పూర్తి చేసిన వారు ఇంజనీరింగ్, మెడిసిన్ కోర్సులు చేయడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలలో కూడా స్థిరపడి ఉన్నారు.పదవ తరగతి లో చేరేందుకు ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీకి 14 సంవత్సరాల వయసు నిండి ఉండాలి చదవడం, రాయడం తెలిసి ఉండాలి ఏదో ఒక తరగతి టి సి, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డును కలిగి ఉండాలి .అదేవిధంగా ఇంటర్ ప్రవేశానికి 10వ తరగతి మార్కుల జాబితా 10వ తరగతి టిసిని దరఖాస్తుతో పాటు అందజేయాలి .ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు కుల ధ్రువీకరణ పత్రం పీహెచ్ వారు ధ్రువీకరణ పత్రాన్ని అందజేయాలి. దరఖాస్తులకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా జూలై 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి రూ .200 అపరాధ రుసుముతో ఆగస్టు 1 వ తేదీ నుండి ఆగష్టు 15వరకు దరఖాస్తుకి అవకాశం ఉన్నది . ఇతర వివరములకు పనివేలల్లో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సంప్రదించవచ్చు. ఆసక్తి కలవారు మీసేవ, ఏపీ ఆన్లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అన్నమయ్య జిల్లా అన్ని ప్రధాన మండలాల్లో ఏఐ సెంటర్లు ఉన్నవి కావున ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల హెడ్మాస్టర్ ను సంప్రదించి దరఖాస్తు చేసుకోవలసిందిగా అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం, అన్నమయ్య జిల్లా కోఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజులు తెలిపారు.

# రికార్డులు పక్కాగా ఉంటేనే ఆన్లైన్ రిజిస్ట్రేషన్

**- అవినీతి అక్రమాలకు చోటు లేదు**
**- దళారులను నమ్మి మోసపోకండి : సబ్ రిజిస్ట్రార్ గురుస్వామి**




**అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం,జూన్ 13:** రికార్డులు సక్రమంగా ఉండి అంతా పక్కాగా ఉంటేనే ఆన్లైన్ రిజిస్టర్ చేయడం జరుగుతుందని మదనపల్లె సబ్ రిజిస్టర్ గురుస్వామి అన్నారు. చాలామంది ప్రజలు తెలియక సబ్ రిజిస్టర్ కార్యాలయం చుట్టూ వస్తూ దళారులు మాటలు నమ్మి మోసపోతారని అలా కాకుండా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అంతేకాకుండా రిజిస్టర్ చేయించుకునేవారు తమ వద్ద అన్ని డాక్యుమెంట్లను పక్కాగా పెట్టుకొని కార్యాలయానికి రావాలన్నారు అంతే కాకుండా ఎవరైనా రిజిస్టర్ కానివి కూడా రిజిస్టర్ చేయిస్తామని చెప్పినా నమ్మి మోసపోకూడదని ఆయన అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు రైతులు తమ డాక్యు మెంట్లు పక్కాగా ఉన్నట్లయితే రిజిస్టర్ చేయడం జరుగుతుందన్నారు. ఇందులో దళారులకు ఎలాంటి చోటు లేదన్నారు.

# అనంతలో అంగన్వాడీ పిలుస్తోంది




**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 13:** అనంతపురం రాణి నగర్‌లో ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడీ పిలుస్తోంది ర్యాలీ శుక్రవారం నిర్వహించారు.ఆరేళ్ల నిండిన పిల్లలను ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. మూడేళ్ల పిల్లలకు అక్షరాభ్యాసము నిర్వహించారు. అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌పై డిస్కవర్ అనిల్ ఒంటరి పోరాటం...

## - బట్ట సంచి ఉద్యమానికి నాంది

**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం, జూన్ 13:** ప్లాస్టిక్ కాలుష్యం ఒక పెద్ద సమస్య, దీనిని తగ్గించడానికి , నివారించడానికి డిస్కవర్ అనిల్ ఒంటరి పోరాటం చేస్తున్నారు.ప్లాస్టిక్ సంచులకు ప్రత్యా మ్నాయ గత సంవత్సరం సుమారు 150000 బట్ట సంచులు ఉచితంగా పంచిన అనిల్ కుమార్ ఇప్పుడు ఒక వినూత్న బట్ట సంచుల ఉద్యమానికి నాంది పలికారు.నగరంలో ఉన్న మహిళా కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్లతో చేతులు కలిపి అక్కడ పని నేర్చుకుంటున్న మహిళల ద్వారా చీరలతో బట్ట సంచులు తయారు చేయిస్తూ ఆర్ . ఆర్.ఆర్ కాన్సెప్ట్ ఏ.ఎం.సి తో కలిపి రియూస్ అనే నినాదంతో చీరలతో బట్ట సంచులు కుట్టిస్తున్నారు . ఇందులో భాగంగా ప్లాస్టిక్ సంచులు హరి కట్టడమే కాకుండా ఎందరో మహిళలకు ఉపాధి కలిగే విధంగా ఒక ప్రణాళిక తో ఈ కార్యక్రమం రూపాంతరం చేసుకుంది.



రోజుకు సుమారు 1000 సంచిలో ఈ గ్రూపు మహిళలు చీరలనుండి సంచులు తయారు చేయడం ఒక వినూత్న ప్రయత్నం తద్వారా ప్రతిరోజు సుమారు ఈ మహిళలకు 8000 రూపాయల సంపాదన ఉంటుంది. ఈ సందర్భంగా అనంతపురం అనిల్ కుమార్ మాట్లాడుతూ.... ఇలాంటి మహిళలు 15000 మంది ఉన్నారని వీరందరూ ఈ బట్ట సంచల ఉద్యమంలో భాగస్వాములు కాగలిగితే వారిని నగరపాలక సంస్థ మెప్మా ఈ మహిళలకు తోడ్పాటు ఇవ్వగలిగితే మన జిల్లాలో ఒక్క ప్లాస్టిక్ సంచి కూడా అవసరం ఉండదని తద్వారా కోట్ల రూపాయలు విలువచేసే బట్ట సంచిలో ఈ మహిళలే తయారు చేసి వారి కాళ్ళ మీద వాళ్లు నిలబడగలరని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ కి మొదటి నుండి అండగా నిలబడిన కమిషనర్ గారికి డిప్యూటీ కమిషనర్ గారికి మెప్మా పీడీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లాలని... తీసుకువెళ్లేందుకు తాను ఎప్పుడూ ముందుంటామని చెప్పారు . మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ... ఒక పర్యావరణ ప్రేమికుడు కేవలం సమస్యలను లేవనెత్తడమే కాకుండా ఆ సమస్యలకు పరిష్కారం ఇది అని చూపడం ఆ పరిష్కారాన్ని అమలులో పెట్టి తద్వారా ఎందరో మహిళలకు జీవనోపాధి చూపించడం హర్షనీయమని అనిల్‌కుమార్‌ని అభినందించారు.ఈ బట్టసంచుల ఉద్యమంలో అనంతపురం పురపాలక సంస్థ కూడా భాగస్వాములు అవుతామని ఇది పెద్ద ఎత్తున తీసుకువెళ్తామని కమిషనర్ తెలియజేశారు.




# సుప్రీం కోర్టు తీర్పు చంద్రబాబుకు చెంపపెట్టు

**-ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేలా సుప్రీంకోర్టు వ్యాఖ్యలు**
**-రాష్ట్రంలో ఏడాదిగా కొనసాగుతున్న నియంత పాలన**
**- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి**



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 13 :** సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ విషయంలో సుప్రీం కోర్టు తీర్పు సీఎం చంద్రబాబుకు చెంపపెట్టు అని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. సాక్షి టీవీ డిబేట్‌లో విశ్లేషకులు వ్యాఖ్యలు చేస్తే కొమ్మినేనిపై కేసు ఎలా పెడతారంటూ సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించిందని, ఇది ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడమేనని అన్నారు. ఇటీవల డిబేట్‌లో విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలతో సాక్షికి, సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేనికి ఏ సంబంధం లేకపోయినా.. వాటిని ఆపాదిస్తూ తెలుగుదేశం పార్టీ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా అలజడి సృష్టించారని పేర్కొన్నారు. ఇదే సమయంలో మాజీ సీఎం జగన్, ఆయన సతీమణి భారతిపై కూడా దుష్ప్రచారం చేశారన్నారు. కుట్రపూరితంగా వ్యవహరించి రాష్ట్ర వ్యాప్తంగా సాక్షి కార్యాలయాలు పై దాడి చేశారని, తక్షణం వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులు, అక్రమ కేసులతో ఏడాదిగా రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందని మండిపడ్డారు. కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టులో కూటమి ప్రభుత్వం కనీస నిబంధనలు పాటించలేదన్న విషయం సుప్రీం కోర్టు తీర్పు ద్వారా స్పష్టమైందని తెలిపారు.

రాష్ట్రంలో అమలవుతున్న రెడ్ బుక్ రాజ్యాంగానికి ఈ తీర్పు కచ్చితంగా చెంపపెట్టని, కోర్టు తీర్పుతో రాష్ట్ర ప్రభుత్వం చేసింది ముమ్మాటికీ అక్రమ అరెస్టే అని తేలిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్న సుప్రీం వ్యాఖ్యలు రాష్ట్రంలో పరిస్థితికి అద్దం పడుతున్నాయని.. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు.

# మధ్యాహ్న భోజనం పాఠశాలల్లోనే వండాలి





**హిందూపురం - సూర్య వాస్తవం, జూన్ 13 :** హిందూపురం పట్టణంలో గల కొన్ని పాఠశాలల్లో గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని కొంతమంది పాఠశాలలో వండించకుండా ఒక వ్యక్తికి అప్ప చెప్పి,ఆ వ్యక్తి ఇతర ప్రాంతాల్లో వండి పాఠశాలలకు ఆటోల ద్వారా పంపిణీ చేస్తుంటాడు,దీంతో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా భోజనాలు తీసుకురాకపోవడంతో విద్యార్థులు మధ్యాహ్న భోజనానికి రాగా వారికి సరిపడా భోజనం లేకపోవడం జరుగుతుంది...కాకపోతే ఎక్కడొ వండిన భోజనం పాఠశాలలకు చేరేలోపు చల్లారి భోజనంపై ఈగలు వాలుతున్న అదే భోజనాన్ని పిల్లలకు వడ్డించడం జరుగుతుంది. పిల్లలు తినకపోవడంతో ఇంటి నుండి భోజనాలు తెచ్చుకుంటున్నారు.

పాఠశాలలోనే వండాల్సి ఉండగా ఇతర ప్రాంతాల్లో వండి ఇక్కడికి తీసుకు వస్తుండడంతో విద్యార్థులకు అరకొరగా భోజనం వడ్డిస్తున్నారని, అందులోనూ మెనూ ప్రకారం లేకుండా, నాణ్యత లేకుండా భోజనం చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని మధ్యాహ్న భోజనాన్ని పాఠశాలలోనే వండి నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# శ్రీవారి లడ్డూ ప్రసాదంపై అసత్య ప్రచారాలు మానుకోండి

## - తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు/ప్రధాన కార్యదర్శి చీర్ల కిరణ్



**తిరుపతి (టీటీడీ), సూర్య వాస్తవం, జూన్ 13:** తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లాకు చెందిన నవీన్ కుమార్ అనే వ్యక్తి తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం పై సోషల్ మీడియా ద్వారా చేస్తున్న దుష్ప్రచారంను టీటీడీ ఉద్యోగ సంఘ నాయకులు చీర్ల కిరణ్ తీవ్రంగా ఖండించారు. శ్రీవారికి ఎంతో ఇష్టమైన లడ్డూ ప్రసాదం ను పోటు సిబ్బంది చాలా పవిత్రంగా తయారు చేస్తారని, అటువంటి పవిత్రమైన లడ్డు ప్రసాదం ను తినేటప్పుడు నోటిలో గాయమైందని సదరు వ్యక్తి ఆరోపించడం చాలా దారుణం అని తెలిపారు. ఆ వ్యక్తి లడ్డు ప్రసాదం తినేటప్పుడు తన నాలుకను తానే కొరుక్కోవడంతో నాలుక కింద భాగంలో చిన్నపాటి గాయం అయినట్లు మెడికల్ రిపోర్ట్స్ కూడా వచ్చాయని తెలిపారు. అయినప్పటికీ, టీటీడీ ప్రతిష్టను దెబ్బతీయాలని, టీటీడీ నుండి నష్ట పరిహారం పొందాలని, తద్వారా పబ్లిసిటీ పొందాలనే దురుద్దేశంతో ఆ వ్యక్తి లడ్డూ ప్రసాదంపై సోషల్ మీడియా లో ఇటువంటి అసత్య ప్రచారాలు, ఆరోపణలు చేస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని, భక్తులను గందరగోళపరిచేలా ఇలాంటి దురుద్దేశపూరిత చర్యకు పాల్పడిన ఆ వ్యక్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్ ప్రకటన ద్వారా తెలిపారు.

# ప్రపంచ రక్త దాతల దినోత్సవం




**హిందూపురం టౌన్ -సూర్య వాస్తవం, జూన్ 13 :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గవర్నమెంట్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్ హిందూపురంలో ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా రక్తదానం పై అవగాహన కల్పించడం జరిగింది ప్రపంచ రక్త దినోత్సవం సందర్భంగా 55 బ్లడ్ యూనిట్స్ కలెక్ట్ చేసారు . రక్త దాతలకు సర్టిఫికెట్స్ అందించారు. ఈ సందర్భంగా బ్లడ్ ట్రాన్స్ఫ్యూషన్ సర్వీసెస్ ఆదేశాల మేరకు ఫోమ్ బోర్డ్స్ , పాంప్లేట్స్ ఇనాగురేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిండెంట్ లింగన్న సత్య సాయి జిల్లా డీ ఎల్ ఎ టీ ఓ తిప్పయ్య దిశ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకట రత్నం డీ సి హెచ్ మధుసూదన్ మెడికల్ ఆఫీసర్ చరణ్ కుమార్ ఎంపీడీఓ సరస్వతి రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ చైతన్య ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగిరెడ్డి బ్లడ్ బ్యాంకు సిబ్బంది , చైతన్య సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భిణులకు పౌష్టికాహారం అందించిన ప్రజా ప్రతినిధులు



**గుత్తి-సూర్యవాస్తవం, జూన్ 13:** గుత్తి గుంతకల్ నియోజక వర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తల్లి కీ.శే. శారదమ్మ ,గుమ్మనూరు నారాయణ స్వామి భార్య కీ.శే. త్రివేణి జ్ఞాపకార్థం 38వ శుక్రవారం గుత్తి పట్టణం ప్రభుత్వ ఆసు పత్రి నందు గర్భిణీ స్త్రీలకు ఉచిత పౌష్టిక భోజన కార్యక్రమం ఏర్పాటు చేసినవారు గుత్తి మండలం జక్కల చెరువు గ్రామంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ గుర్రాల రామాంజనేయులు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన గుత్తి ప్రభుత్వ ఆసు పత్రి సీనియర్ డాక్టర్ ఎల్లప్ప మాట్లాడుతూ ...గర్భిణీ స్త్రీలకు ఉచిత పౌష్టిక ఆహారం అందించడం వల్ల గర్భిణీ స్త్రీలు, పుట్టబోయే శిశువు ఆరోగ్యంతో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినటువంటి గుత్తి మండలం జక్కల చెరువు ఫీల్డ్ అ సిస్టెంట్ రామాంజనేయులుని శాలువా కప్పి పూల దండ వేసి అభి నందించడం జరిగినది. వారినివారి కుటుంబాన్ని దేవుడు ఎల్లవేళలా రక్షించాలని తెలియజేశారు ఈ ప్రోగ్రాంలో పాల్గొన్నవారు గుత్తి పట్టణం, గుత్తి మండల ఎన్ డి ఏ కూటమి నాయకులు కార్యకర్తలు, అనుబంధ కమిటీ సభ్యులు హాజరు కావడం జరిగినది.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

## - మున్సిపల్ కమిషనర్‌కు వినతి



**గుత్తి -సూర్యవాస్తవం, జూన్ 13 :** గుత్తి మున్సిపాలిటీ కమీషనర్ జబ్బర్ మియాకి విన్నత పత్రం సమర్పించడం జరిగింది విషయ మేమనగా వర్షాకాలం స్టార్ట్ అయింది కాబట్టి తుఫాన్లు పెద్ద పెద్ద వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి కాబట్టి డ్రైనేజీలు మురికి కాలువలు రోడ్లమీద నీళ్లు నిలువ లేకుండా శుభ్రం చేసి ప్రజలకి సీజ న్ వ్యాధులు అంటు రోగాలు విష జ్వరాలు వాంతులు బేదులు ఈ రోగాలు రాకుండా కాపాడే బాధ్య త మున్సిపాలిటీ ఇవన్నీ రాకూడ దంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలా బ్లీచింగ్ పౌడర్ స్ప్రే లాంటివి ప్రతి ఒక్క వార్డులో పిచికారి చేసి బ్లీచింగ్ పౌడర్ లాంటివి అన్నీ కూడా వాడి ఆ యొక్క సీజన్ వ్యాధుల్ని అరికట్టాలి మరి ప్రభుత్వాసుపత్రిలో అరకోర సౌకర్యాలు ఉంటాయి కాబట్టి ఎక్కువ వాంతులు బెదులు అనేటివి వ్యాప్తి చెందితే హాస్పిటల్ కూడా నిండిపోతాయి కాబట్టి ముందు జాగ్ర త్త చర్యలుగా ప్రజల్ని కాపాడే బా ధ్యత ప్రభుత్వాన్ని కాబట్టి మున్సి పాలిటీ ముందస్తు చర్యలు తీసుకొని పట్టణ మున్సిపాలిటీ ప్రజల్ని కాపాడాలని చెప్పి కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో సిపిఐ మండలకార్యదర్శి రాందాస్ పట్టణ కార్యదర్శి రాజుయాదవ్‌ని యోజకవర్గం సహాయ కార్యదర్శి రమేష్‌బాబు రైతు సంఘంని యోజకవర్గ అధ్యక్షులు వెంకటరా ముడు మండల సహాయ కార్య దర్శి నరసింహయ్య పట్టణ సహాయ కార్యదర్శి నజీర్ మహిళా సంఘం నియోజకవర్గం మహమ్మదా రసూల్ తదిరులు పాల్గొన్నారు.



# టీజర్ లీక్‌పై 'రాజా సాబ్' యూనిట్

ప్రభాస్ కథానాయకుడిగా నటించిన సినిమా 'రాజాసాబ్'. డిసెంబర్ 5న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 16న టీజర్‌ను విడుదల చేయటానికి చిత్ర నిర్మాతలు ఏర్పాట్లు చేస్తున్నారు. అభిమానులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సరిగ్గా ఇలాంటి సమయంలోనే ఎవరో టీజర్‌ని లీక్ చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో మూవీ టీమ్ అప్రమత్తమైంది. హెచ్చరిస్తూ ట్వీట్ చేసింది. 'రాజాసాబ్ కంటెంట్ ఎవరి సోషల్ మీడియాలోనైనా కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. అలానే అకౌంట్ సస్పెండ్ చేయిస్తాం. అందరూ మాకు సహకరిస్తారని అనుకుంటున్నాం' అని మూవీ టీమ్ ట్వీట్ చేసింది. మారుతి దర్శకత్వం వహించిన ఈ సినిమాని ఈ ఏడాది డిసెంబరు 5న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు కొన్నిరోజుల క్రితమే నిర్మాతలు ప్రకటించారు. హారర్ కామెడీ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ నటించారు. సంజయ్ దత్ విలన్‌గా చేశారు. తమన్ సంగీతాన్ని అందించారు. షూటింగ్ పూర్తయిన ఈ సినిమా వీఎఫ్ఎక్స్ వర్క్ ఎక్కువగా ఉండటం వల్ల ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది.





# ఘనంగా అవికా గోర్ నిశ్చితార్థం

తెలుగు టీవీ ప్రేక్షకులకు 'చిన్నారి పెళ్లికూతురు'గా పరిచయమై సిల్వర్ స్క్రీన్ పై హీరోయిన్ గా దగ్గరైన యువనటి అవికా గోర్ తన జీవితంలో ఓ ముఖ్యమైన ఘట్టానికి అడుగులు వేశారు. తన ప్రియుడు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ మిలింద్ చాంద్వానీని పెళ్లాడబోతున్నారు. మిలింద్ తో నిశ్చితార్థం జరిగినట్లు ఆమె అధికారికంగా ప్రకటించారు. ఈ వార్తతో ఆమె అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నిశ్చితార్థానికి సంబంధించిన కొన్ని ఫొటోలను కూడా అవికా షేర్ చేశారు. ఒక ఫొటోలో మిలింద్ చేతిని పట్టుకుని ఆనందంగా నవ్వుతూ కనిపించగా, మరో ఫొటోలో మిలింద్ బుగ్గపై ముద్దుపెడుతూ తన ప్రేమను వ్యక్తం చేశారు.

# యోధుడిగా గోపీచంద్

గోపీచంద్ హీరోగా సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై శ్రీనివాసా చిట్టూరి ఓ పీరియాడిక్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పవన్ కుమార్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ సినిమా భారీ బడ్జెట్‌తో, భారీ స్థాయిలో షూటింగ్ జరుగుతోంది. గోపీచంద్ నటిస్తున్న తన 33వ చిత్రమిది. ఆయన పుట్టినరోజుని పురస్కరించుకుని మేకర్స్ పోస్టర్‌తోపాటు గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో గోపీచంద్ లుక్ చూస్తే షాక్ అవ్వాల్సిందే.

ఒక యోధుడిగా అద్భుతంగా ట్రాన్స్‌ఫార్మ్ అయ్యారు. పొడవాటి జుట్టు, యుద్ధగాయాలు, నుదిటిపై వీర తిలకంతో కనిపించిన ఇంటెన్స్ లుక్ ఫ్యాన్స్‌ను సర్‌ప్రైజ్ చేసింది. చేతిలో ఖడ్గంతో యుద్ధరంగంలో కనిపించిన ఈ పోస్టర్ శక్తి, శౌర్యాన్ని ప్రజెంట్ చేస్తోంది.

మంచుతో కప్పబడిన అద్భుతమైన పర్వత శ్రేణుల నడుమ గ్లింప్స్ ప్రారంభమవుతుంది. ఓ యోధుడు తన టెంట్ నుంచి బయటకు వస్తాడు. తాను ప్రేమగా పెంచిన గుర్రంతో మమేకమయ్యే విజువల్‌లో తన తలను గుర్రం తలపై ఆనిస్తూ, మౌనంగా ఓ వాగ్దానాన్ని చేస్తాడు. దీనికి బ్యాక్‌గ్రౌండ్‌లో 'ధీర ధీర' సంగీతం మ్యాజికల్ అనుభూతిని కలిగిస్తుంది. ఈ విజువల్స్ మనసును తాకుతూనే పవర్‌ఫుల్‌గా, పీస్ మెడిటేటివ్ ఫీల్‌ను ఇస్తున్నాయి. ఐబీ 71 (ఆకాశంలో), ఘాజి (నీటిలో), అంతరిక్షం (అంత రిక్షంలో) వంటి విభిన్న కథ చిత్రాలతో తన ప్రత్యేక కథనశైలి, సాంకేతిక నైపుణ్యంతో గుర్తింపు పొందిన దర్శకుడు సంకల్ప్ రెడ్డి ఇప్పుడు మరో డిఫరెంట్ జోనర్‌లోకి అడుగుపెట్టారు.

ఈ సినిమాలో భారతదేశ చరిత్రలో మరిచిపోయిన ఒక కీలక ఘట్టాన్ని సంకల్ప్‌రెడ్డి అద్భుతంగా మలిచారు. 7వ శతాబ్దం నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా ఇప్పటి వరకు ఎవరూ టచ్ చేయని ఒక చారిత్రక ఘటనను ఆవిష్కరిస్తూ, మరిచిపోయిన అధ్యాయానికి మళ్లీ జీవం పోస్తోంది. గోపిచంద్ ఈ సినిమాలో ఇప్పటివరకు ఎప్పుడూ చూడనివంటి విభిన్న పాత్రలో కనిపించనున్నారు. కాశ్మీర్ అందమైన లొకేషన్లలో



తొలి షెడ్యూల్ చిత్రీకరణ పూర్తయ్యింది. ఆ అద్భుత దృశ్యాలు బిగ్ స్క్రీన్‌పై గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వనున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో భారీ స్థాయిలో రూపొందించిన సెట్లో నెక్స్ట్ షెడ్యూల్ ప్రారంభమైంది. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: సంకల్ప్ రెడ్డి, నిర్మాత: శ్రీనివాసా చిట్టూరి, సమర్పణ: పవన్ కుమార్.



# లార్డ్స్ టెస్ట్ రసవత్తరం

- కమిన్స్‌కు ఆరు వికెట్లు
- దక్షిణాఫ్రికా 132ఆలౌట్
- ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ 82/7

**లండన్:** లార్డ్స్ వేదికగా జరుగుతున్న ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్(డబ్ల్యుటిసి) ఫైనల్ రసవత్తరంగా సాగుతోంది. కెప్టెన్ ప్యాట్ కమిన్స్ (6/28) సంచలన బౌలింగ్‌తో దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 138పరుగులకే ఆలౌట్ కాగా.. అనంతరం దక్షిణాఫ్రికా పేసర్లు ఎన్గిడి, రబడా దెబ్బకు ఆసీస్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 82పరుగులకే 7వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. దీంతో ఈ టెస్ట్ గెలుపులో ఉత్కంఠ నెలకొంది. అంతకుముందు దక్షిణాఫ్రికా జట్టు 5వికెట్ల నష్టానికి 126పరుగులతో పటిష్టంగా ఉన్న దశలో కమిన్స్ నిప్పులు చెరిగే బౌలింగ్‌తో మెరిసాడు. 121 పరుగుల వద్ద లంచ్‌కు వెళ్లిన సఫారీ జట్టు ఆ తర్వాత కేవలం గంట వ్యవధిలోనే మిగిలిన వికెట్లను కోల్పోయింది. ఒకే ఓవర్లో రెండు వికెట్లు తీసిన కమిన్స్.. కేశవ్ మహరాజ్(7) రనౌట్ కాగా.. రబడ (1) గాల్లోకి లేపిన బంతిని బౌండరీ వద్ద వెబ్‌స్టర్ అందుకోవడంతో సఫారీ జట్టు 138కే ఆలౌట య్యింది. దాంతో, తొలి ఇన్నింగ్స్‌లో కంగారూలకు 74 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది.

### మూడో కెప్టెన్‌గా రికార్డు

లంచ్ తర్వాత తన పేస్ పవర్ చూపించిన కమిన్స్ ఒకే ఓవర్లో రెండు వికెట్లు తీశాడు. కైలీ వెర్రినే(13)ను ఎల్బీగా వెనక్కి పంపిన అతడు.. ఆ తర్వాత మార్కో యాన్సెన్(0)ను బౌల్డ్ చేసి దక్షిణాఫ్రికాను ఆలౌట్ అంచున నిలిపాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా క్రీజులో పాతుకుపోయిన డేవిగ్ బెడింగ్హామ్(45) జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. నిన్నటి నుంచి విసిగిస్తున్న అతడిని ఔట్ చేయడం ద్వారా కమిన్స్ ఐదో వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. తద్వారా లార్డ్స్ మైదానంలో ఐదు వికెట్ల ప్రదర్శన చేసిన మూడో కెప్టెన్‌గా చరిత్రకెక్కాడు కమిన్స్. అలాగే రబడను ఔట్ చేయడం ద్వారా కమిన్స్ టెస్టుల్లో 300 వికెట్ల క్లబ్‌లో చేరాడు. ఈ ఘనత సాధించిన 8వ ఆసీస్ బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్ జట్టు 32ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 91పరుగులు చేసింది. ఎన్గిడి, రబడాల పేస్‌కు ఆసీస్ బ్యాటర్లంతా పెవీలియన్‌కు క్యూ కట్టారు. లబూషేన్(22), స్మిత్(13) మాత్రమే రెండంకెల స్కోర్ చేశారు. అంతకుముందు ఆ జట్టు టీ విరామ సమయానికి 2 వికెట్ల నష్టానికి 32 పరుగులు చేసింది.




### స్కోర్‌బోర్డు

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ : 212 ఆలౌట్

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ : మార్‌క్రమ్ (బి)స్టార్క్ 0, రికెల్టన్ (సి)ఖవాజా (బి)స్టార్క్ 16, ముల్డర్ (బి)కమిన్స్ 6, బవుమా (సి)లబూషేన్ (బి)కమిన్స్ 36, స్టబ్స్ (బి)హేజిల్‌వుడ్ 2, బెడింగ్హామ్ (సి)క్యారీ (బి)కమిన్స్ 45, వెర్రెయానే (ఎల్‌బి)కమిన్స్ 13, యాన్సెన్ (సి అండ్ బి)కమిన్స్ 0, మహరాజ్ (రనౌట్) హెడ్/క్యారీ 7, రబడా (సి)వెబ్‌స్టెర్ (బి)కమిన్స్ 1, ఎన్గిడి (నాటౌట్) 0, అదనం 12. (57.1ఓవర్లలో ఆలౌట్) 138పరుగులు. వికెట్ల పతనం: 1/0, 2/19, 3/25, 4/30, 5/94, 6/126, 7/126, 8/135, 9/138, 10/138 బౌలింగ్: స్టార్క్ 13-3-41-2, హేజిల్‌వుడ్ 15-5-27-1, కమిన్స్ 18-6-28-6, లియాన్ 8-3-12-0, వెబ్‌స్టెర్ 3-0-20-0

**ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ :** లబూషేన్ (సి)వెర్రెయానే (బి)యాన్సెన్ 22, ఖవాజా (సి)వెర్రెయానే (బి)రబడా 6, గ్రీన్ (సి)ముల్డర్ (బి)రబడా 0, స్మిత్ (ఎల్‌బి) ఎన్గిడి 13, హెడ్ (బి) ముల్డర్ 9, వెబ్‌స్టెర్ (ఎల్‌బి)ఎన్గిడి 9, క్యారీ (బ్యాటింగ్) 14, కమిన్స్ (బి)ఎన్గిడి 6, స్టార్క్ (బ్యాటింగ్) 6, అదనం 7. (32ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 91పరుగులు. వికెట్ల పతనం: 1/28, 2/28, 3/44, 4/48, 5/64, 6/66, 7/73 బౌలింగ్: రబడా 7-0-21-2, యాన్సెన్ 11-3-20-1, ముల్డర్ 5-0-12-1. ఎన్గిడి 9-0-35-3.




# శుచి స్థానంలో రాధా

**ముంబయి:** భారత మహిళల జట్టు ఈనెలలో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనకు వెళ్లే భారత జట్టును బిసిసిఐ ఇప్పటికే ప్రకటించగా.. తాజాగా గాయపడ్డ శుచి ఉపాధ్యాయ స్థానంలో రాధా యాదవ్‌ను ఎంపిక చేసింది. శ్రీలంక వేదికగా జరిగిన ట్రయాంగులర్ సిరీస్‌లో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన 20ఏళ్ల ఎడమ చేతి వాటం స్పిన్నర్ అయిన శుచి ఉపాధ్యాయ కాలికి తీవ్ర గాయమైంది. దీంతో ఇంగ్లండ్‌తో జరిగే వన్డే సిరీస్‌కు ఎడమచేతి వాటం స్పిన్నర్ అయిన రాధా యాదవ్‌ను పిలిచినట్లు బిసిసిఐ గురువారం ప్రకటించిం ది. ఈ పర్యటనలో భాగంగా భారత మహిళల జట్టు ఇంగ్లండ్‌తో ఐదు టి20ల సిరీస్‌తోపాటు మరో మూడు వన్డేల సిరీస్‌లో తలపడనుంది.

జట్టు: టి20: హర్మన్(కెప్టెన్), మంధాన(వైస్ కెప్టెన్), షెఫాలీ, రోడ్రిగ్స్, రీచా, యాస్టికా(వికెట్ కీపర్లు), హర్లీన్, దీప్తి, స్నేహ రాణా, శ్రీచరాని, అమన్‌జ్యోత్, అరుంధతి, క్రాంతి గాడ్, సయాలి, రాధా.

వన్డేలకు:హర్మన్(కెప్టెన్), మంధాన(వైస్ కెప్టెన్), ప్రతిక, హర్లీన్, రోడ్రిగ్స్, రీచా, యాస్టికా(వికెట్ కీపర్లు), తేజల్, దీప్తి, స్నేహ రాణా, శ్రీచరాణి, అమన్‌జ్యోత్, అరుంధతి, క్రాంతి గాడ్, సయాలి, రాధా.



# కూటమి ప్రభుత్వం సబ్సిడీ విత్తన వేరుశనగ పంపిణీ

**పామిడి– సూర్య వాస్తవం,జూన్ 13:**
పామిడి మండలంలోని పాళ్యం గ్రామంలో రైతు సేవ కేంద్రం నందు కూటమి నాయకులు ఆదినారాయణ, రైస్ మిల్ శర్మాష్ వలి ఆధ్వర్యంలో సచివాలయం అగ్రికల్చర్ అధికారిని రాధారాణి సమక్షంలో విత్తనవేరుశనగ కాయలు శుక్రవారం రైతులకుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్నదని, రాష్ట్రానికి సూపరిపాలన అందించిందన్నారు. రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందాలన్నదే కూటమిప్రభుత్వం ధ్యేయమన్నారు. రైతు బాగుంటే దేశం బాగుంటుందని, రైతు బాగుండాలని విత్తన వేరుశెనగ 40% సబ్సిడీతో పంపిణీ చేస్తున్నదన్నారు.కూటమి అభివృద్ధి సంక్షేమానికి, మిక్కిలి ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. ఇచ్చిన హామీల ప్రకారం సూపర్ సిక్స్ లో భాగంగా తల్లికి వందనం పథకం విడుదల చేశారు. త్వరలో రైతులకు పెట్టుబడి సహాయం కింద అన్నదాత సుఖీభవ పథకం అమలు పరుస్తామన్నారు.గత ప్రభుత్వం మాదిరి కాకుండా ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి 13,00రూపాయలు ప్రకారం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ చౌదరి,శర్మాష్ వలి, తిరుపతయ్య, జయ, శ్రీనివాసులు,మల్లికార్జున, అగ్రికల్చర్ అసిస్టెంట్ రాధారాణి, సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ నాయుడుపేట ప్రాజెక్టు మహాసభ

**- కనీస వేతనం 26000 ఇవ్వాలి.**
**- ఫోన్ యాప్‌లు ఒక్క యాప్‌గా చేయాలని ఎఫ్ ఆర్ ఎస్ తీసివేయాలి**
**- అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి**
**- రాజకీయ వేధింపలను అరికట్టాలి**
**- సమస్యలన్నిటిపై భవిష్యత్తులో అంగన్వాడీలు పోరాటాలకు సిద్ధం కావాలి**
**- అంగన్వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి వాణిశ్రీ**





**నాయుడుపేట– సూర్య వాస్తవం, జూన్ 13:** నాయుడుపేట ఐసిడిఎస్ వద్ద అంగనవాడి ప్రాజెక్టు మహాసభలు శుక్రవారం నాయుడుపేట లోని సి ఐ టి యు కార్యక్రమం లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి వాణిశ్రీ మాట్లాడుతూ అంగన్వాడీ ప్రధానమైన సమస్యల కనీస వేతనం 26000 ఇవ్వాలి ఫోన్ యాప్లు ఒక్క యాప్ గా చేయాలని ఎఫ్ ఆర్ ఎస్ తీసివేయాలని మే నెల అంత సెలవులు ఫుల్ డే ప్రకటించాలని అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని రాజకీయ వేదింపలను అరికట్టాలని తదితర సమస్యలన్నిటిపై భవిష్యత్తులో అంగన్వాడీలు పోరాటాలకు సిద్ధం కావాలని ఆమె అన్నారు లినూతన కమిటీ 12 మందితో ఎంపిక చేశారు అధ్యక్షులు రూపా దేవి.ప్రధాన కార్యదర్శి నెలవాల శ్యామలమ్మ. ట్రెజరరు మేరీ ప్రమీల ను. గౌరవ అధ్యక్షులుగా శివకవి ముకుంద. అంగన్వాడీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రాజెక్ట్ కమిటీ సభ్యులు సంధ్యారాణి. కళావతి. విజయనిర్మల. జానకమ్మ. నవనీత. ప్రవీణ. ఉష. సింధుజ. స్వర్ణలత. సుబ్బలక్ష్మి. శాంతి. తదితరులు సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ఎయిరిండియా విమాన ప్రమాదంలో మరణించిన వారికి జనసేన నివాళి

**నెల్లూరు–సూర్య వాస్తవం, జూన్ 13:** అహ్మదాబాదు విమాన ప్రమాదంలో మరణించిన వారికి జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయంలో ఎయిరిండియా విమాన ప్రమాదంలో మరణించిన వారికి జనసేన నివాళిసూర్య వాస్తవం నెల్లూరు.అహ్మదాబాదు విమాన ప్రమాదంలో మరణించిన వారికి జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయంలో క్యాండిల్స్ వెలిగించి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో తిరుపతి జిల్లా జనసేన ఇంచార్జ్ హస్త కళా కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ తో జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, ప్రయాణీకులే కాకుండా అభం,శుభం తెలియని మెడికో లు కూడా ఇందులో మరణించడం మరింత బాధాకరంగా ఉంది.మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర్ రామిరెడ్డి,సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్,కార్యాలయం జిల్లా కార్యాలయం ఇన్చార్జ్ జమీర్,జనసేన నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,గుర్రం కిషోర్,జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,పట్టణ కార్యదర్శి హేమచంద్ర యాదవ్,ఈగి సురేష్,సుధా మాధవ్, సందీప్, మనోజ్, అనుదీప్, ఉదయ్, కరీం, శ్రీకాంత్, వెంకట్ యాదవ్, పవన్ యాదవ్ తదితరులు పాల్గొనడం జరిగింది.




## పెండింగ్ ప్రాజెక్టులు, నిధుల విడుదల

# అంశాలను త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తాం

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుంది**
**- ప్రభుత్వ హామీల రాజ్యసభ అధ్యయన సందర్శన బృందం చైర్మన్ డాక్టర్ ఎం తంబి దురై**




**తిరుపతి– సూర్య వాస్తవం, జూన్ 13:**
ప్రభుత్వ హామీలపై రోడ్లు మరియు జాతీయ రహదారులు, పర్యాటక శాఖ, పౌరవిమాన యానం, అటామిక్ ఎనర్జీ, కోల్ గనుల శాఖ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్మెంట్, కెనరా బ్యాంక్ మరియు పంజాబ్ నేషనల్ బ్యాంక్ కు సంబంధించిన అంశాలపై రాజ్యసభ అధ్యయన సందర్శన బృందం తిరుపతి తాజ్ హోటల్ నందు సమీక్ష నిర్వహించి సమావేశంలో వచ్చిన పలు అంశాలను రాజ్యసభ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లి సంబంధిత మంత్రిత్వ శాఖల ద్వారా పెండింగ్ అంశాల పరిష్కార దిశగా చర్యలు చేపడతామని కమిటీ చైర్మన్ డాక్టర్ ఎం తంబి దురై పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక తాజ్ హోటల్ నందు ప్రభుత్వ హామీల పై రాజ్యసభ అధ్యయనం సందర్శన బృందం చైర్మన్ ఆధ్వర్యంలో రోడ్లు , జాతీయ రహదారులు, పర్యాటక శాఖ, పౌరవిమాన యానం, అటామిక్ ఎనర్జీ, కోల్ గనుల శాఖ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్మెంట్, కెనరా బ్యాంక్ ,పంజాబ్ నేషనల్ బ్యాంక్ లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ కమిటీ ప్రభుత్వ హామీల పై రాజ్యసభ చే ఏర్పాటుచేసిన కమిటీ అని దీనికి రాజ్యసభ చైర్మన్ భారత ఉపరాష్ట్రపతి గారు ఉంటారని తెలిపారు. సాధారణంగా పలు నియోజకవర్గాలకు చెందిన రాజ్యసభ సభ్యులు వారి నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలైన పెండింగ్ ప్రాజెక్టులు నిధుల విడుదల నిరుద్యోగ సమస్య తదితర అంశాలపై ప్రశ్నిస్తుంటారని వాటిపై ప్రభుత్వం ఇచ్చిన హామీల పై వాటి అమలు సమీక్షించడానికి ఈ ప్రభుత్వ హామీల రాజ్యసభ అధ్యయన సందర్శన బృందం ఏర్పాటయిందని తెలిపారు. ఈ కమిటీ పలు రాష్ట్రాల సందర్శన చేసి సమీక్షిస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సందర్శన చేయడం జరిగిందని, గౌరవ రాజ్యసభ సభ్యులు పార్లమెంటు నందు పలు ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ అంశాలు, నిధులకు సంబంధించిన అంశాలు, తదితర వివరాలు అడుగుతూ ఉంటారని తెలిపారు. కార్యక్రమానికి ముందుగా సదరు కమిటీ గుజరాత్ రాష్ట్ర అహ్మదాబాద్ నందు ఎయిర్ ఇండియా విమాన ప్రమాద దుర్ఘటనలో పలువురు చనిపోయిన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. గౌరవ భారత ప్రధానమంత్రి ఈ దుర్ఘటనపై మరియు బాధిత కుటుంబాలకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పెండింగ్ అంశాలపై చర్చించడం జరిగిందని సదరు సమీక్ష సమావేశం ఫలప్రదమైందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావలసిన నిధులు, పూర్తి కావల్సిన ప్రాజెక్టులు వాటికి సంబంధించి సమస్యలను వాటి వివరాలను రాజ్యసభ చైర్మన్ కు వివరిస్తామని పరిష్కార దిశగా చర్యలు చేపడతామని చైర్మన్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధుల విడుదలకు, ప్రాజెక్టుల పురోగతికి, జాతీయ రహదారులు తదితర వాటి అభివృద్ధి కొరకు అండగా ఉండేందుకు సుముఖంగా ఉందని అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధుల కొరత ఉన్నదని, ఏపీ అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం అని, దానికి నిధులకు అన్ని విధాలుగా అండగా కేంద్ర ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. దేశవ్యాప్తంగా పలు ప్రాజెక్టులు నిర్మాణం అవుతున్నాయని అందులో ఏపీలో కూడా పలు ప్రాజెక్టులు నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. కొన్ని అటవీ ప్రాంతాలలో జాతీయ రహదారులు విస్తరణకు అవకాశం లేని వాటిలో పర్మిషన్‌లు రావడం కష్టమని తెలిపారు. మిగిలిన ప్రాంతాలలో రహదారుల అభివృద్ధికి పుష్కలంగా నిధులు కేటాయించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పెద్ద ఎత్తున శాటిలైట్ రహదారులు వస్తున్నాయని అందులో ముంబై నుండి చెన్నై కి ఆంధ్రప్రదేశ్ మీదుగా సదరు రహదారి వెళుతుందని తద్వారా చెన్నై రాష్ట్రమే కాకుండా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ జాతీయ రహదారుల వలన కృష్ణపట్నం పోర్టు బాగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.



సదరు సమీక్ష సమావేశం ఫలప్రదమైందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావలసిన నిధులు, పూర్తి కావల్సిన ప్రాజెక్టులు వాటికి సంబంధించి సమస్యలను వాటి వివరాలను రాజ్యసభ చైర్మన్ కు వివరిస్తామని పరిష్కార దిశగా చర్యలు చేపడతామని చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా తిరుమల శ్రీవారి దర్శన భాగ్యం కల్పించడంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే కెనరా బ్యాంక్ పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ హామీలపై రాజ్యసభ అధ్యయన సందర్శన బృందం సభ్యులు బీరేంద్ర ప్రసాద్ బైశ్య, నీరజ్ డాంగి, బాబుభాయ్ జెసంగ్‌బాయి దేశాయ్, ఆర్ గిరిరాజన్,మొహమ్మద్ నదిముల్ హక్ డా, మేధా విశ్రామ్ కులకర్ణి, ఆదిత్య ప్రసాద్, శ్రీమతి దర్శన్ సింగ్, లహర్ సింగ్ సిరోయా, జిగ్నేష్ సోలంకి పాల్గొన్నారు.

తిరుపతి జిల్లా జెసి శుభం బన్సల్, జిల్లా ఫారెస్ట్ అధికారి వివేక్, కెనరా బ్యాంక్ ఎండి కే.సత్యనారాయణ రాజు, సిజిఎం అలోక్ అగర్వాల్, సర్కిల్ హెడ్ పాండురంగ మితాంతయ, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎండి అశోక్ చంద్ర, సీజీఎం సునీల్ కుమార్ చుగ్ పలువురు డీజీఎంలు వారి సిబ్బంది, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం పై వైకాపా బులుగు విషం కక్కుతున్నది

**- ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం కార్యక్రమం కింద రూ.15 వేలు ఇస్తుంటే కడుపు మంటతో వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారు**
**- రూ.2 వేలు లోకేష్ జేబుల్లోకి పోయాయంటూ వైసీపీ నేతలు దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారు**
**- గాజుల ఖాదర్బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు**



**అన్నమయ్య బ్యూరో –సూర్య వాస్తవం,జూన్ 13 :** వైసీపీ పాలనలో రూ.13 వేలు ఇచ్చారు. అంటే అప్పుడు రూ.2 వేలు జగన్ జేబుల్లోకి పోయాయా? తాడేపల్లి ప్యాలెస్కు చేరాయా అని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు .శుక్రవారం నాడు ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ?జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం ఇప్పుడు 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తుంది. ?కుటుంబంలో ఒక్కరికే అనే షరతు పెట్టి పేద, మధ్య తరగతి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను జగన్ మోహన్ రెడ్డి మానసికంగా వేధింపులకు గురి చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు."కేజి నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తాను.. ఎంతవరకు చదవుకుంటే అంతవరకు చదివిస్తాను.. మేనమామగా చెబుతున్నాను" అని మాటలు చెప్పి బడుగు బలహీన, మైనార్టీ వర్గాలకు చందిన 12 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేసింది మీరు జగన్ కాదా? అని సూటిగా ప్రశ్నించారు. 2019 ఎన్నికల ప్రచారంలో "మీ ఇంట్లో ఇద్దరు పిల్లల్ని బడికి పంపండి ఒక్కొక్కరికరూ.15వేల చొప్పున ఇస్తాము" అంటూ జగన్ రెడ్డి ప్రచారం చేయలేదా?
అధికారంలోకి వచ్చాక ప్రతి కుటుంబంలో ఒక్క విద్యార్థికే రూ.13వేలు ఇస్తామంటూ మాయమాటలు చెప్పలేదా
?పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అర్హత ఉన్న ప్రతి విద్యార్థికీ లబ్ది చేకూరుస్తుంటే
బెంగళూరులో కూర్చొని జగన్ రెడ్డి విష ప్రచారం చేస్తున్నారని చెప్పారు
?ప్రతి విద్యార్థి చదువుకునేందుకు దోహదపడే విధంగా నేరుగా వారి తల్లి/సంరక్షకుని ఖాతాలో డబ్బులు వేస్తుంటే స్వాగతించకుండా తప్పుడు ప్రచారాలు చేయడం జగన్
దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని చెప్పారు
వైసీపీ హయాంలో ఈ పథకం కోసం కేవలం రూ.5 వేల కోట్లు ఖర్చు పెడితే.. ఇప్పుడు కూటమి
ప్రభుత్వం రూ.10 వేల కోట్లు మేర ఖర్చు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు
వేస్తుంది. అని తెలియజేశారు
?రూ.2 వేలు లోకేష్ బాబు కొట్టేశారంటూ వైసీపీ చేస్తున్న దుష్ప్రచారంపై జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని చెప్పారు
?విద్యార్థులకు పెట్టే చిక్కీలు, కోడుగుడ్డులు, కందిపప్పులో కూడా కమిషన్లు తీసుకున్న
నీఛ చరిత్ర వైకాపాది .
?గత ప్రభుత్వంలో అమ్మ ఒడి నిధులు ఎప్పుడు పడతాయా అని విద్యార్థులు, వారి
తల్లిదండ్రులు వేచి చూసేవారు.
నేడు పాఠశాలలు ప్రారంభమైన రోజునే విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నగదు
జమయ్యాయంటే విద్యార్థులపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతోంది.

?విద్యార్థులు, వారు తల్లిదండ్రులు సంతోషంగా ఉంటే జగన్ రెడ్డి – కో మాత్రం కలల్లో
నిప్పులు పోసుకుంటున్నారు సూపర్ సిక్స్‌లోని తల్లికి వందనం అమలు చేయడం తో ఇప్పుడు జీర్ణించుకోలేక కడుపు మంటతో నే దీనిపై దుష్ప్రచారం కి దిగారు .
దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను . ఇప్పటికైనా వైసీపీ నాయకులు ఇటువంటి విమర్శలు మానుకోవాలని హితవుపలికారు.

# మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

- యువతీ యువకులతో కిక్కిరిసిన ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం
- 5వేల ఉద్యోగాలకు రిజిస్ట్రేషన్, 3500మంది హాజరు, 1450మందికి ఉద్యోగాలు
- నియామక పత్రాలతో సంబరంగా యువత
- ప్రభుత్వానికి, ఎమ్మెల్యే దగ్గుపాటికి కృతజ్ఞతలు
- ఇక నుంచి ప్రతి 3నెలలకు ఒకసారి జాబ్ మేళా
- 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమన్న ఎమ్మెల్యే దగ్గుపాటి




**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 13:** అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఉద్యోగాల జాతర కనిపించింది. ఎమ్మెల్యే దగ్గుపాటి సారథ్యంలో స్కిల్ డెవలప్మెంట్, సీడాప్ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం కిక్కిరిసిపోయి కనిపించింది. ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని ముందుగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. మొత్తం 5వేల ఉద్యోగాలకు యువతీ, యువకులు రిజిస్ట్రేషన్ చేసుకోగా.. 3500మంది జాబ్ మేళాలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. కేవలం అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుంచే కాకుండా ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. మొత్తం 60 కంపెనీలు ఉద్యోగాల కల్పనకు ముందుకొచ్చాయి. ఉదయం నుంచి సాయంత్రం ఇంటర్వ్యూల ప్రక్రియ వేగంగా సాగింది. మొత్తం 1450మందికి ఉద్యోగాలు వచ్చాయి. జాబ్ మేళా అనంతరం సాయంత్రం ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రతి ఒక్క అభ్యర్థి భోజన సౌకర్యం కల్పించారు. అలాగే కంపెనీ ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలతో పాటు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదల, తపన ఉంటే ఏదైనా సాధించవచ్చని.. 1998లో నేను రెండున్నర వేల వేతనంలో ఉద్యోగంలో చేరానని.. ఇప్పుడు 1500మంది ఉద్యోగులు పని చేస్తున్నారన్నారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన తాను ఇంత సాధించానన్నారు. విధి నిర్వహణంలో రాత్రి 1గంట వరకు మేల్కొన్న తెల్లవారుజామున 4.45కి లేచి తన కార్యకలాపాలు ప్రారంభిస్తానన్నారు.



గత ఐదేళ్లలో జరిగిన నష్టాన్ని నివారిస్తూ రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నానన్నారు. అందుకే ఈ ఏడాది కాలంలోనే 7లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయని 7 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఐటీ, ఫార్మా, మ్యానిఫ్యాక్చరింగ్ యూనిట్లు ఏర్పాటు చేశారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 20లక్షల ఉద్యోగాల కల్పిస్తామన్నారు. కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాకు ఆటోమొబైల్, సోలార్ ఇతర పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తున్నాయాన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో ఇంటింటికీ ఒక సాఫ్ట్ వేర్ ఉండేలా చేశారని.. ఇప్పుడు ఇంటింటికీ ఒక ఎంటర్ ప్రెన్యూర్ కావాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. జిల్లాలో ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించి పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు వివరించారు. జిల్లా కేంద్రంలో నిరుద్యోగ యువత ఎక్కువగా ఉన్నారని అందుకే సుమారు 60కంపెనీలతో ఈ జాబ్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. ఇక నుంచి ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీడీఎం సూర్యనారాయణ, ప్రతాపరెడ్డి, నారాయణస్వామి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ, డి ఆర్ డి ఏ పి డి శైలజ, కమిషనర్ బాలస్వామి, కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బలవంతపు భూ సేకరణ ఆపాలి

- జిల్లా కార్యదర్శి బాల రంగయ్య

**రాప్తాడు - సూర్య వాస్తవం, జూన్ 13:** ఎంస్ఎంఇ పార్క్ పేరుతో బలవంతపు భూసేకరణను ఆపాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాలరంగయ్య సి.ఐ.టి.టు జిల్లా ఉపాధ్యక్షులు టి రామాంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎంస్ఎంఇ పార్క్ కోసం మా భూములు ఇవ్వలేమని రైతులు రైతు సంఘం నాయకులతో కలిసి తాసిల్దార్ విజయకుమారి కి వినతిపత్రం అందజేశారు.ఈ సంధర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ రాప్తాడు మండలం బొమ్మేపర్తి గ్రామం లో సర్వే నెంబర్ 37 లోని దాదాపు 120 ఎకరాలను ఎంస్ఎంఇ పార్క్ కోసం బలవంతంగా సేకరిస్తున్నారని లాక్కుంటున్నారని అన్నారు.27 మందికి రైతులకు 60 సంవత్సరాల క్రితం ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకాలు డి పట్టాలు మంజూరు చేసిందన్నారు. ఆ భూమిలో పెద్ద పెద్ద గుట్టలు రాళ్లు ఉన్నటువంటి వాటిని ఒక్కో రైతు రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఖర్చు పెట్టుకుని భూమిని చదును చేసుకున్నారు. అదే భూమిలో బోర్లు వేసుకుని పంటలు పండిస్తున్నారు. పాడి కోసం షెడ్లు ఏర్పాటు చేసుకుని ఆవులు గొర్రెలు, మేకలు పెంచుకుంటూ అక్కడే జీవనం సాగిస్తూ ఉన్నారు.వీరికి ఆ భూమి తప్ప ఎక్కడే గాని సెంటు భూమి కూడా లేదు. ఉన్న ఈ కాస్త భూమి లేకపోతే వాళ్ల కుటుంబాలు వలసలు ఆత్మహత్యల పాలు అవుతాయని అన్నారు.ప్రభుత్వం గత సంవత్సరం ఆగస్టు నెలలో ఏపీఐఐసీ పరిశ్రమల పేరుతో భూములు కావాలని స్థానిక తహసిల్దార్ లేఖ రాస్తే ఈ సంవత్సరం మార్చి నెలలో తహసిల్దార్ 307 సర్వేనెంబర్ లో ఉన్నటువంటి 114 ఎకరాలను ఏపీఐఐసీ కి అప్పగించడానికి లెటర్ పంపారు. అయితే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం కనీసం ఆ రైతులకు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా పరిశ్రమల పేరుతో ఆ భూములను పేదల నుండి దూరం చేయడం చాలా దుర్మార్గమైనటువంటి చర్య అని అన్నారు. పరిశ్రమలు ఉపాధి అవసరమే కానీ పేదల చేతుల్లో ఉన్న భూములను తీసుకోవడం సబబు కాదు. ఎటువంటి ఆధారం లేని వారికి ప్రభుత్వం సహాయం చేయాల్సింది పోయి ఇలా వారికి సమాచారం తెలియకుండా దౌర్జన్యంగా తీసుకోవడం అన్యాయము.



అందువల్ల ఆ కుటుంబాలను ఆదుకోవడం కోసం ప్రభుత్వం వేరే భూములు చూసుకోవాలని రైతులు స్పష్టంగా తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి పోతలయ్య, రైతులు ముత్యాలప్ప వన్నూరప్ప నిర్మల, మౌనిక,పార్వతమ్మ, ఎల్లమ్మ, మల్లికార్జున మాధవయ్య, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# ఏపీలో శాంతిభద్రతలు దిగజారాయి

- తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి



**నాయుడుపేట- సూర్య వాస్తవం, జూన్ 13:** కూటమి ప్రభుత్వం ఏర్పడింది మొదలు రాష్ట్రంలో శాంతిభద్రతలు దిగజారాయని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి మండిపడ్డారు. అనంతపురం జిల్లాలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులపై టిడిపి నేతలు అత్యాచారానికి పాల్పడ్డ ఘటన గూర్చి అరకు ఎంపీ గుమ్మా తనూజ రాణితో కలిసి ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేశారు. అత్యాచారానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ ని కోరినట్లు ఎంపీ తెలిపారు.

రాష్ట్రంలో అరాచకపాలన కొనసాగుతుందని, వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలు, సాక్షి జర్నలిస్ట్ లపై పోలీసు వ్యవస్థని కేంద్రీకరించడం వలన నిఘా కొరవడి రాష్ట్రంలో అరాచకాశక్తులు పెట్రేగి పోయారని మహిళల పై, బాలికలపై అత్యాచారాలు పెరిగాయని విచారం వ్యక్తం చేశారు. ఇటీవల సత్యసాయి, ఆనంతపురం జిల్లాలలో జరిగిన అత్యాచార ఘటనల గూర్చి ప్రస్థావిస్తూ కూటమి అరాచకాలను ఎండగట్టారు. ఈ ఘటనల గూర్చి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున జాతీయ మహిళా కమిషన్, జాతీయ ఎస్టీ కమిషన్ కి ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇంతక మునుపు ఫిర్యాదు అయిన హరికృష్ణ పై దాడి పై జాతీయ మానవ హక్కుల సంఘం స్పందించి రెండు వారాలలో నివేదిక పంపాలని ఏపీ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ఎన్ని కేసులు పెట్టిన ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామన్నారు.



# విమాన ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు అల్లాహ్ ధైర్యాన్ని ఇవ్వాలి

- అల్లాహ్‌ను ప్రార్థించిన మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్
- పవిత్ర శుక్రవారం మసీదులో ప్రత్యేక ప్రార్థనలు

**మదనపల్లి – సూర్య వాస్తవం, జూన్ 13:** మదనపల్లె మండలం సిటి యం క్రాస్ రోడ్డు నూరానీ మసీదులో శుక్రవారం మదనపల్లె వైయస్సార్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. విమాన ప్రమాద దుర్ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు అల్లాహ్ ధైర్యాన్ని ఇచ్చి తోడుగా నిలవాలని అల్లాహ్ ను ప్రార్థించడం జరిగిందని తెలిపారు. మసీదులో స్దానిక ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. స్దానిక ముస్లింలు, వైయస్సార్సిపి నాయకులు ఆహ్వానం మేరకు మసీదులో ప్రార్థనలకు హాజరయ్యారు. ముందుగా నిస్సార్ అహమ్మద్ కు స్దానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రార్థనలు అనంతరం నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ గుజరాత్ లోని అహమ్మదాబాద్ లో జరిగిన విమానం ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో సుమారు 265 మంది మృతి చెందారనే విషయం ఎంతో భాదించిదని అన్నారు. ప్రమాదంలో ఆప్తులను కోల్పోయిన వారందరూ తీవ్ర దుఃఖంలో వున్నారని వారందరికి ప్రజలంతా ఏకమై అండగా నిలవాలని కోరారు. ఈ ఘటనలో తమ వారిని కోల్పోయిన వారు త్వరగా మామూలు స్థితికి రావడానికి అల్లాహ్ దీవెనలు ఇవ్వాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్దానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశమై చర్చలు జరిపారు. ఈ కార్యక్రమం లో ముతవల్లి మెహబూబ్ బాషా, వైస్సార్సీపీ యువనేత ఖాదర్, జాకీర్ భాయ్, ఐలు, డిష్ బాబా, రహమతుల్లా, షంషీర్, షఫివుల్లా, యూనస్, నవాజ్, షానవాజ్, జబివుల్లా, రియాజ్, ఖిజార్ ఖాన్, యాసిన్, అబ్దుల్లా మసీదు కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశం

- ఐదు సంవత్సరాల లోపు పిల్లల పోషణ పై సూచనలు
- సిడిపిఓ వై. నాగవేణి



**మదనపల్లి –సూర్య వాస్తవం, జూన్ 13:** మదనపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం నందు మదనపల్లి అర్బన్ మరియు రూరల్ అంగన్వాడి కార్యకర్తలకు సమావేశం నిర్వహించడం జరిగిందని సిడిపిఓ వై. నాగవేణి తెలిపారు. ఈ సమావేశంలో అంగన్వాడీ పిలుస్తుంది అనే కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ పిల్లల నమోదు పెంచడం, నాణ్యతతో కూడిన ప్రీస్కూల్ విద్య ను అందించడం, స్కూల్ రెడీనెస్ కార్యక్రమాలు, ఐదు సంవత్సరాల లోపు పిల్లల పోషణను గుర్తించడం వారి పోషణ స్థితిని మెరుగు పరచడంలో తీసుకో వాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా మదనపల్లి అర్బన్ రూరల్ అంగన్వాడి కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్స్ అలాగే ఉటెన్సిల్స్ ఇవ్వడం జరిగిందని వివరించారు.

# ఎస్‌బిఐ మదనపల్లి మెయిన్ బ్రాంచ్‌లో రక్తదాన శిబిరం



**మదనపల్లి - సూర్య వాస్తవం, జూన్ 13:** బ్యాంకర్స్ డే సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ , భారత మాత స్ఫూర్తి కేంద్రంల సహకారంతో జిల్లా సర్వ జన ప్రభుత్వ బోధన ఆసుపత్రి నందు బ్లడ్ బ్యాంకుకు 45మంది రక్తధానం చేయడం జరిగినది. ఎస్‌బిఐ మదనపల్లి మెయిన్ బ్రాంచ్ మేనేజర్, సిబ్బంది ఇతర బ్రాంచ్‌ల సభ్యులు అధికారులు, బ్యాంకు కస్టమర్స్ రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ మదనపల్లి మెయిన్ బ్రాంచ్ మేనేజర్ సతీష్ కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్, సిబ్బంది, మౌలాలి, చంద్రశేఖర్, గోవర్ధన్, డి ఆర్.జగదీష్ ఇతర సభ్యులు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్‌ఐ రమేష్ బాబు



**రామసముద్రం - సూర్య వాస్తవం, జూన్ 13:** మండలంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఎస్సై రమేష్ బాబు బాధ్యతలు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్‌ఐ రవీం ద్రబాబు బదిలీపై వెళ్లడంతో అన్నమయ్య జిల్లా రాయచోటిలో స్పెషల్ బ్రాంచ్‌లో విధులు నిర్వ హిస్తున్న రమేష్ బాబు శుక్రవారం బాధ్యతలు చేపట్టి శాంతిభద్రతల పై ప్రత్యేకంగా దృష్టి సాధిస్తామని తెలిపారు. సర్వత్ర ఫిర్యాదుల పై తక్షణం స్పందించి బాధ్యులకు న్యాయం చేకూరుస్తామని తెలిపారు.

# అంగన్వాడీల్లోనే ఆటపాటల విద్య

## - ఐసీడీఎస్ పీడీ నాగమణి



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 13:** మూడేళ్లు నిండిన చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్య అంగన్వాడీ కేంద్రాల్లో లభిస్తుందని ఐసీడీఎస్ పీడీ నాగమణి అన్నారు. అనంతపురం రూరల్ ప్రాజెక్ట్ పరిధిలోని కక్కలపల్లి కాలనీ అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ ఉమా శంకరమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం శుక్రవారం నిర్వహించారు. ప్రాజెక్టు డైరెక్టర్ నాగమణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు 85% మెదడు అభివృద్ధి చెందుతుందని, అంగన్వాడీ కేంద్రంలో ఆటపాటల ద్వారా విద్యనందిస్తారని వివరించారు. ఆరు రకాల అభివృద్ధి పిల్లల్లో పెంపొందించే విధంగా అంగన్వాడీ కేంద్రంలో తీర్చిదిద్దుతారని పేర్కొన్నారు. మూడేళ్ల వయస్సు నిండిన పిల్లలను అంగన్వాడీకి పంపి వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రాజెక్టు పరిధిలోని సూపర్వైజర్లు భారతి, జ్యోతి అంగన్వాడీ కార్యకర్తలు సరళ, అపర్ణ, హసీనా, రామలక్ష్మి, వరలక్ష్మి, పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

# విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు



**గుత్తి-సూర్య వాస్తవం,జూన్ 13:** గుత్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటి విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నాయకత్వన గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సూచనలతో గుత్తి పట్టణ అధ్యక్షుడు యంకే చౌదరి సహకారంతో గుత్తి పట్టణం తాడపత్రి రోడ్ జంగాల కాలనీలోని జె పి హెచ్ హై స్కూల్‌లో విద్యార్థిని విద్యార్థులకు సర్వేపల్లి రాధా కృష్ణ మిత్ర కిట్లు మరియు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థి విద్యార్థుల తల్లి అకౌంట్లో 15000/- ఈ రోజు రేపు జమచేయడం జరుగుతుంది. అందుగ్గాను ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఎంతో సంతోషం వ్యక్తపరుస్తున్నారు. ఈ పథకాల అమలు చేసిన ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు ఇంచార్జ్ మైనార్టీ సీనియర్ నాయకులు ఎస్ యం భాష,వార్డు అధ్యక్షుడు జడ్పీటీసీ వెంకటేష్ బూత్ కన్వీనర్ జంగాల మద్దిలేటి, ఈబూదీ సుధాకర్, తాటికొండ శీను,స్కూల్ చైర్మన్ జంగాల వెంకటేష్ హె యం మేడం టీచర్ సూర్యప్రతాప్ పాల్గొనడం జరిగింది.

# శాంత్రి భద్రతలు, అరాచక శక్తుల విషయంలో రాజీ వద్దు

## - 4వ పట్టణ నూతన సీఐ జగదీష్‌కు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన

## - ఎమ్మెల్యే దగ్గుపాటితో మర్యాదపూర్వకంగా భేటీ అయిన సీఐ జగదీష్



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 13:**శాంతి భద్రతల పరిరక్షణ, అరాచక శక్తులను కట్టడి చేయడంలో ఎక్కడా రాజీ పడవద్దని 4వ పట్టణ సీఐ జగదీష్ కు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. తాజాగా ఆయన సీఐగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వచ్చి.. మర్యాదపూర్వకంగా కలిశారు. 4వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న అంశాల గురించి చర్చించారు. ఎక్కడైనా సరే అధికార పార్టీ పేరు, నా పేరు చెప్పి హద్దులు మీరితే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తి స్వేచ్ఛగా పని చేయవచ్చన్నారు. నేరాల నియంత్రణపై ప్రత్యేక ఫోకస్ చేయాలని సీఐ జగదీష్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

# హంద్రీనీవా నీరందించే పనులు మొదలు పెట్టండి

## - ఎమ్మెల్యే సునీత



**రాప్తాడు-సూర్య వాస్తవం, జూన్ 13:**
రాప్తాడు నియోజకవర్గంలో అప్పర్ పెన్నార్ (పేరూరు) ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు అందించే పనులు ప్రారంభించాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రితో ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు.రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.వీటిలో ప్రధానంగా అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ (పేరూరు) పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.ఇందు కోసం పెండింగ్ లో ఉన్న భూసేకరణ మొదలు పెట్టాలని గతంలో భూములిచ్చిన రైతులకు పరిహారం మంజూరు చేయాలన్నారు.హంద్రీనీవా కాలువ పరిధిలో రూ.1.10లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయం మేరకు డిస్ట్రిబ్యూటరీలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం రూ.17కోట్లతో తయారుచేసిన అంచనాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు.అలాగే పండమేరు వాగుపై రోడ్డు,బ్రిడ్జి నిర్మాణానికి రూ.4.90కోట్లు నిధులు మంజూరు చేయాలన్నారు. గత ఏడాది భారీ వర్షాలకు తెగిపోయిన కనగానపల్లి సాగునీటి చెరువు మరమ్మతుకు నిధులు ఇవ్వాలన్నారు. నడిమి వంకకు రక్షణ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు గురించి చర్చించారు.రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే ఈ అంశాలు తన దృష్టికి వచ్చాయని వెంటనే అధికారులకు ఆదేశాలిస్తామన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబుతో కూడా చర్చించి పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు చేపడతామని హామీ ఇచ్చారు.



# ప్రజలతో సమావేశమైన సిఐ వంశీకృష్ణ

## - వివిధ అంశాలపై అవగాహన

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 13:** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో ... కళ్యాణదుర్గం మండలం గోళ్ల గ్రామంలో పోలీసులు ప్రజలతో సమావేశమయ్యారు. సి.ఐ వంశీకృష్ణ పర్యవేక్షణలో పోలీసులు ఫుట్ పెట్రోలింగ్ చేపట్టి అనంతరం వివిధ అంశాలపై అవగాహన చేశారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ, సైబర్ మోసాలు- అవగాహన, దొంగతనాలు జరుగకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలో తీసుకోవాలో గ్రామస్తులను చైతన్యం చేశారు. శక్తి మొబైల్ యాప్ సేవలు, బాల్య వివాహాలు- అనర్థాలు, చట్టపరమైన చర్యలు మరియు సిసి కెమేరాల ప్రాముఖ్యతపై వివరించారు.

# మండల తహశీల్దారుగా క్రాంతి కుమార్ బాధ్యతలు స్వీకరణ



**లక్కిరెడ్డిపల్లి -సూర్య వాస్తవం, జూన్ 13:** లక్కిరెడ్డిపల్లి మండల తహసీల్దార్‌గా ఎన్. క్రాంతి కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఆయన బదిలీపై లక్కిరెడ్డిపల్లి వచ్చారు.గతంలో ఇక్కడ పనిచేసిన తహసిల్దార్ శ్రీనివాసులు రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా తహసిల్దార్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం రెవెన్యూ సిబ్బంది నూతన తహసీల్దార్ కు పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రెడ్డన్న,రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదోనిలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత : ఏపీఎస్పీడీసీఎల్



**ఆదోని - సూర్య వాస్తవం, జూన్ 13:** ఆదోని పట్టణంలో నేడు 33/11 కెవి సబ్-స్టేషన్లు, విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్లలో నిర్వహణ పనుల కారణంగా ఆదోని పట్టణం, చుట్టుపక్కల గ్రామాలలో ఉదయం 8:00 నుంచి మధ్యాహ్నం 12:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. అసౌకర్యానికి ఏపీ ఎస్పీడీసీఎల్ చింతిస్తోందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

# పారిశుధ్య కార్మికున్ని పరామర్శించిన ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 13:** అనంతపురం నగరపాలక సంస్థలో పారిశుధ్య కార్మికుడు సుంకన్న ప్రమాదవశాత్తు జరిగిన ఆక్సిడెంట్‌లో గాయపడి ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, విషయం తెలుసుకున్న వెంటనే అనంతపురం నియోజకవర్గ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు ఆసుపత్రిలో పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెదగ్గైన వైద్యం అందించాలని సూచించారు. పారిశుధ్య కార్మికుడికి భరోసా కల్పిస్తూ అండగా ఉంటానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ ఇచ్చారు.

# ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం హృదయ విదారకం

## - దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష



**మదనపల్లి -సూర్య వాస్తవం, జూన్ 13:** గుజరాత్ రాజధాని అహ్మదాబాద్ నుండి లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి గురై 240 మందికి పైగా ప్రయాణికులతో పాటు 50 మంది మెడికల్ కళాశాల విద్యార్థులు మృతి చెందడం తమని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పత్రిక ప్రకటన ద్వారా విమాన ప్రమాదం మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. టేక్ ఆఫ్ అయినా కొన్ని నిమిషాలకే విమానం ప్రమాదాన్ని గురికావడం అందులో ప్రయాణిస్తున్న 169 మంది భారతీయులు 53 మంది బ్రిటన్ వాసులతోపాటు 244 మంది తో పాటు బీజే వైద్య కళాశాల వసతి గృహం నందు 50 మంది దాకా విద్యార్థులు మృత్యువాత పడడం బాధాకరమని అన్నారు, మదనపల్లి నియోజకవర్గ ప్రజల తరఫున మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఘటన స్థలానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , విమానయాన శాఖామంత్రి రామ్మోహన్ నాయుడు మృతుల కుటుంబాలను ఓదార్చడం జరిగిందన్నారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమాన ఘటనపై తీవ్ర విచార వ్యక్తం చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.

# అనంత నగరంలో వాహన తనిఖీలు ముమ్మరం



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 13:** అనంతపురం లో పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో వాహనాల తనిఖీలలో నగర సి.ఐ లు, ఎస్సైలు పాల్గొన్నారు. గంజాయి, అక్రమ మద్యం, తదితరాలు అక్రమ రవాణా జరుగకుండా లోతుగా తనిఖీ చేశారు. అంతేకాకుండా... రోడ్డు భద్రతపై దృష్టి సారించారు. ఆటోలలో అధిక లోడ్ తో ప్రయాణీకులు తరలించకుండా , మద్యం సేవించి వాహనాలు నడపకుండా, త్రిబుల్ రైడింగ్ వెళ్లకుండా తనిఖీ చేశారు. అనంతపురం ఒన్ టౌన్, టూటౌన్ , త్రీటౌన్, ఫోర్త్ టౌన్ రూరల్, ట్రాఫిక్ పోలీసులుముఖ్య కూడళ్లు, ప్రధాన రహదారులపై వాహనాల తనిఖీ నిర్వహించి ట్రాఫిక్ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. నగరంలో వాహనాల రాకపోకలు సులువుగా సాగేలా చర్యలు చేపట్టారు.


PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )